


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం ,
నవంబరు 29, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-



## మల్లారెడ్డి కేసులో మొదటిరోజు పూర్తైన విచారణ

2లో



## చైనాలో కొవిడ్ కల్లోలం

ఆక్సిజన్ యంత్రాలకు డిమాండ్

వెంటిలేటర్లు, ఆక్సీమీటర్లకు కూడా.. 90 రెట్లు పెరిగిన డిమాండ్

కొనుగోళ్లకు 1.20 కోట్ల మంది సిద్ధం

2లో

## నేను ఏ పార్టీలోకి వెళ్లను.. అవసరమైతే పార్టీ పెడతా



2లో

సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి జగ్గారెడ్డి



## రేపు బైంసాలో బీజేపీ బహిరంగ సభ

**రేపు బైంసాలో బీజేపీ బహిరంగ సభ**

నిర్మల్ జిల్లా: బైంసాలో బీజేపీ బహిరంగ సభ రేపు యధావిధిగా నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 వరకు సభ నిర్వహించనున్నారు. బహిరంగ సభ అనంతరం 2వ రోజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రను ప్రారంభించనున్నారు. అంతకుముందు నిర్వహించాలనుకున్న %% జంక్షన్ వద్ద యధావిధిగా నిర్వహించుకోవడానికి పోలీసులు అనుమతి ఇచ్చారు. అంతకుముందు.. హైకోర్టు సూచనల మేరకు సభ, పాదయాత్రను రీషెడ్యూల్ చేసినట్లు బీజేపీ సీనియర్ నేత గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. బండి సంజయ్ పాదయాత్రకు హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. హైకోర్టు సూచనల మేరకే పాదయాత్ర నిర్వహిస్తామని మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభానికి ముందు బండి సంజయ్.. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామంలోని మహాపోచమ్మ దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



యాదాద్రి

# పవర్ ప్లాంట్‌తో దేశానికి కీర్తి

**ప్లాంట్ నిర్మాణ పనులను వేగంగా చేయాలి.. కార్పొరేట్లకు తలొగ్గకుండా ప్రభుత్వ రంగంలో నిర్మాణం**

- 30 వేల మంది సిబ్బంది స్థానికంగా ఉండేలా టౌన్‌షిప
- బొగ్గు నిల్వలకు 30 లక్షల టన్నుల సామర్థ్యంతో స్టాక్ యార్డు
- హైదరాబాద్ సహా అన్ని ప్రాంతాలకు విద్యుత్తు కనెక్టివిటీ
- ప్లాంట్‌లో 576 మంది స్థానికులకు శాశ్వత ఉద్యోగాలు
- 2,800 మెగావాట్ల లక్ష్యంతో అక్కడే సోలార్ పవర్ ప్లాంట్
- 2030 కల్లా రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల ఉత్పత్తి: కేసీఆర్
- జూన్ 2024 నాటికి పవర్ ప్లాంట్ పూర్తి: జెన్‌కో సీఎండీ

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్రాజెక్టు.. భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను పెంచుతుందని సీఎం కేసీఆర్ అన్నారు. ప్లాంట్ నిర్మాణం కోసం ప్రైవేట్, కార్పొరేట్ శక్తులు ఎంత ఒత్తిడి తెచ్చినా తలొగ్గకుండా 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టును ప్రభుత్వ రంగంలోనే చేపట్టామని తెలిపారు. ప్లాంట్ నిర్మాణ పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం సమీపంలో నిర్మిస్తున్న పవర్ ప్లాంట్ పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం మంత్రులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. తొలుత రెండు హెలికాప్టర్లలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో మధ్యాహ్నం యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ స్థలికి చేరుకున్న సీఎం.. అనంతరం హెలిప్యాడ్ నుంచి

- మిగతా 2వ పేజీలో

## షర్మిల అరెస్టు



- బలవంతంగా హైదరాబాద్‌కు తరలింపు..
- వరంగల్ జిల్లాలో రణరంగంగా పాదయాత్ర
- క్యారవాన్‌కు నిప్పు పెట్టిన టీఆర్ఎస్ కార్యకర్తలు..
- షర్మిల వాహనాలపై రాళ్లతో దాడి
- సుదర్శన్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్..
- పోలీసుల వైఖరిపై షర్మిల ఆగ్రహం
- తెలంగాణ చరిత్రలో ఇదో బ్లాక్ డే..
- బీఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి: షర్మిల

2లో




# రక్షణ పెట్టుబడులకు అనుకూలం



**రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి**

**పారిశ్రామికవేత్తలకు కేటీఆర్ పిలుపు**

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబరు 28: రక్షణరంగ పెట్టుబడులకు తెలంగాణ అత్యంత అనుకూలమైన ప్రాంతమని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని మంత్రి కేటీఆర్ డిఫెన్స్ కంపెనీలకు పిలుపునిచ్చారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మానుఫ్యాక్చరర్స్ అండ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (ఎస్ఐడీఎం) సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. దేశంలో అతిపెద్ద డిఫెన్స్ ఎకో సిస్టం కలిగి ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని, గత ఏడు సంవత్సరాల్లో రాష్ట్రంలో డిఫెన్స్ ఎకో సిస్టం భారీగా

- మిగతా 2వ పేజీలో

**విలేకరులుగా పని చేయాలని అనుకుంటున్నారా?**

ఎందుకు ఆలస్యం... మీకు వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
మీ ప్రాంత సమస్యల పై అవగాహన ఉండి,
ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో మల్చగలితే చాలు...మీరే వార్త మిర్రర్ విలేకరులు

సంప్రదించండి
**ఉప్పల వెంకటేష్**
నెట్ వర్క్ ఇంచార్జ్
**9949222450**

యాదాద్రి జిల్లాలోని మండల రిపోర్టర్లుగా పని చేయాలనే ఉత్సహవంతులు సంప్రదించండి
**గణేష్ సాగర్.**
యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్
**9908710655**

రంగారెడ్డి జిల్లా పరిధిలోని మండల విలేకరులుగా పనిచేయుటకు ఉత్సాహం ఉన్న వారు... సంప్రదించండి
**సంగిశెట్టి ధనుంజయ్**
రంగారెడ్డి జిల్లా రూరల్ స్టాఫ్ రిపోర్టర్
**918074058200**

# బిజెపి ఏ మతానికి వ్యతిరేకం కాదు



**బిజెపి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్**

**రానున్నది బిజెపి ప్రభుత్వమే: మాజీమంత్రి ఈటల రాజేందర్**

హైదరాబాద్, వార్త మిర్రర్: బిజెపి ఏ మతానికి వ్యతిరేకం కాదని, అన్ని వర్గాలను మతాలను ఒకే దృష్టితో చూస్తుందని బిజెపి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. లకిడికాపూల్ లోని హెూటల్ సాయి ప్రతాప్ లో బిజెపి మైనార్టీ మోర్చా కార్యకర్తల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ మైనార్టీ కార్యకర్తల శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి కార్యకర్త సుశిక్షతుడైన సైనికుని మాదిరిగా పని చేసి తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే నని పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి మైనార్టీలు కూడా శక్తి వంచన లేకుండా కృషి చేసే విధంగా మైనార్టీ మోర్చా విభాగం నాయకుడు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాష, ఉపాధ్యక్షుడు ముజీబ్, మమ్మద్ గజిని, రేహమతుల్లా, భరత్ రెడ్డి, విమల్ జైన్, షఫీ యుల్ల తదితరులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్‌లో జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు

రంగారెడ్డి, వార్త మిర్రర్ : బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సామాజిక తత్వవేత్త మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి నిత్య స్పూర్తి ప్రదాత మహాత్మా జ్యోతి రావు ఫులె 132 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బి.సి నాయకుడు ఆకుల అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధి గా తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా హాజరై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతి రావు ఫులె గొప్ప సంఘ సంస్కర్త అనేక మంది బడుగులకు విద్యా భోదన చేసిన గొప్ప ఉపాద్యాయులు గా నిలిచారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజి గడ్డి అన్నారం మార్కెట్ చైర్మెన్ సర్దార్ పుట్టం పురుషోత్తం రావు , సినియర్ నాయకులు బేర బాలకిషన్,మాజి హైదరాబాదు మార్కెట్ చైర్మన్ బొయిని మహేందర్ యాదవ్ ,మాజి కిల్లా మైసమ్మ చైర్మన్ కందికంటి శ్రీదర్ గౌడ్, సినియర్ నాయ కులు బబ్బూరి అనంద్ గౌడ్ ,కర్మాన్ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ సిరిపురం రాజేష్ గౌడ్,యాంద్ర కల్వాన లోకెష్ గౌడ్ , దళిత నాయకులు కొరమొని రాజు,మొగ్గిళ్ల మల్లేష్ గారు,మాజి వార్డ్ మెంబర్ లొడి నర్సింహ గౌడ్,మహిళా నాయకురాలు నాగమణి, సునిత, బాల్రజు గౌడ్,నరేష్ గుప్తా ,యాలాద్రి గౌడ్,నర్సింహ రజకా,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్రను విజయవంతం చేయండి

**బిజెపి రాష్ట నాయకుడు కొలన్ శంకర్‌రెడ్డి**

రంగారెడ్డి, వార్త మిర్రర్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాద యాత్రకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల బీజేపీ రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఛలో " బైంసా పార్ది చౌరస్తా మ 11.30 ని కు"' బిజెపి శ్రేణులు, సాను భూతిపరులు పెద్ద ఎత్తున తరలి బండి సంజయ్ కుమార్ తలపెట్టిన 5 వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ను విజయవంతం చేయాలని కోరారు. బైంసా నుండి కరీం నగర్ వరకు కొనసాగే పాదయాత్రను శాంతి భద్రతల పేరుతో సున్నితమైన అంశం పేరుతో యాత్రకు.... బహిరంగ సభకు, ఇచ్చిన పర్మిషన్ రద్దుచేయడం దారుణమన్నారు. పాదయాత్ర గాని సభ గాని పెట్టడానికి వీలు లేదంటూ పోలీసు అధికారులు, నిరాకరించటాన్ని తీవ్రంగా వ్యతిరే కిస్తున్నామని కొలన్ శంకర్ రెడ్డి మండిపడ్డారు. చివరికి నయా నిజాం కు కేసీఆర్ ప్రభు త్వానికి హై కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటి తీర్పు ఇచ్చిందని, ఇది ప్రజా విజయమని పేర్కొన్నారు., టిఆర్ఎస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో ఈ విధంగా చేస్తున్నారని అర్థమైందనీ, తెలంగాణలో గొప్ప పరిపాల అందిస్తున్నామని చెప్పి గొప్పలు పోతున్నారని విమర్శించారు. దేశంలోనే రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తున్నామని చెప్పుకుంటున్న కెసిఆర్ సర్కార్, బైంసాలో సున్నితమైన ప్రాంతమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి రాష్ట్రంలో రోజురోజుకు బలోపేతం అవుతుండడంతో ముఖ్యమంత్రి ఉక్కిరిబిక్కిరై ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. ఇదేమన్నా జమ్మూ కాశ్మీర్ పాకిస్తాన్ మధ్యలో ఉన్న పీఓకేనా లేక దేశం నుంచి బయటకెళ్ళి యాత్రలు చేస్తూ ఉన్నామా అని ప్రశ్నించారు. ఒక్క పట్టణంలో శాంతిభద్రతలు కాపాడలేని ప్రజలకు రక్షణ కల్పించలేని ముఖ్య మంత్రి గామనకు అవసరమా? అని కొలను శంకర్ రెడ్డి నిలదీశారు. దమ్ముంటే నీవు యా త్రలు చేసుకో... సభలు పెట్టుకో అని అన్నారు. ప్రజాస్వామ్యంలో అందరికీ పాదయాత్రలు చేసుకునే అవకాశం ఉందని, మొన్ననే బాబా అంబేద్కర్ రాజ్యాంగం సాక్షిగా రాజ్యాంగం ప్రకారమే పరిపాలన సాగిస్తామని ముఖ్యమంత్రి ప్రమాణం చేసి, తన ప్రమాణాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు.



## నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ పైన చర్యలు తీసుకోవాలి

దుండిగల్, వార్త మిర్రర్ నవంబర్ 28 : గండి మైసమ్మ ఎమ్మార్వో కార్యాలయం వద్ద సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మాల్లంపేటలోని సర్వే నంబర్ 170 లోని ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లో నిబంధనలకు విరుద్ధంగా లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ దాదాపుగా 50 విల్లాస్ అక్రమంగా నిర్మించడం జరిగింది ఈ అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడంతో గండి మైసమ్మ దుండిగల్ రెవెన్యూ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. అధికారులకు తప్పుడు సర్వే రిపోర్ట్ ఇచ్చి ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారు వెంటనే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు చేయించి నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ రావు, జిల్లా యువ మోర్చా కార్యదర్శి ఎం హతీష్ బాబు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగరావు, బిజెపి మండల ఉపాధ్యక్షులు మురళీధర్ బాబు, మరియు పిట్ల లక్ష్మణ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల విజయ సాయి, శ్రీనివాస్ యాదవ్ హనుమాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# షర్మిల అరెస్టు

వరంగల్, నవంబరు 28: వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల పాదయాత్ర రణరంగంగా మారింది. వరంగల్ జిల్లాలో టీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లదాడికి పాల్పడ్డారు. షర్మిల పాదయాత్రలో ఉండగా.. కిలోమీటరు దూరంలో ఉన్న ఆమె క్యారవాన్‌కు నిప్పు పెట్టారు. పాదయాత్రను అడ్డుకునేందుకు అడుగడునా ప్రయత్నించారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై ఆమె చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరంగం సృష్టించారు. షర్మిల క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు షర్మిలను అరెస్టు చేసి, హైదరాబాద్‌కు తరలించారు. దీంతో ఆమె పాదయాత్రకు 223వ రోజు బ్రేక్ పడినట్లయింది. షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్ర సోమవారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ముగ్దుంపురంలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైంది. చెన్నారావుపేట, ఖాదర్‌పేట, జల్లి మీదుగా శంకరమ్మతండా దగ్గరికి చేరుకోగానే టీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుతగిలారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై షర్మిల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. టీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకోవడంతో పోలీసులు అదనపు బలగాలను రప్పించారు. అయినా వారు అడ్డు తగులుతూనే ఉన్నారు. లింగగిరి గ్రామ శివారులో మధ్యాహ్న సమయంలో షర్మిల బస చేసే క్యారవాన్‌పై ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకున్న పెట్రోల్ పోసి నిప్పు అంటించారు. వైఎస్సార్‌టీపీ కార్యకర్తలు మంటలను ఆర్పివేశారు. అనంతరం బస్సు సమీపంలోకి చేరుకున్న షర్మిల మీడియాతో మాట్లాడి క్యారవాన్‌లోకి వెళ్లారు. పరిస్థితి చేయి దాటే ప్రమాదం ఉందన్న కారణంతో పోలీసులు మరోసారి షర్మిలతో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వినకపోవడంతో అరెస్టు చేసి, బలవంతంగా హైదరాబాద్‌కు తరలించారు. ఆమెను తరలిస్తున్న పోలీసు వాహనాన్ని సైతం టీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పాటు వెనక వస్తున్న షర్మిల బస్సు, ఇతర వాహనాలపై రాళ్లతో దాడి చేశారు. బస్సు అద్దాలతో పాటు షర్మిలకు చెందిన ఫార్చ్యూనర్ వాహనం అద్దాలను పగులగొట్టారు. దారి వెంట టీఆర్ఎస్ శ్రేణులు ఎక్కువగా ఉండడం, రాళ్లతో దాడులు చేస్తుండడంతో వాహనాలను, బస్సును చెన్నారావుపేట పోలీసుస్టేషన్‌కు తరలించారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు షర్మిల బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ ఉదయం నుంచి టీఆర్ఎస్ కార్యకర్తలు పాదయాత్రకు అడ్డు తగులుతూనే ఉన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడని, ఎలాంటి అవినీతికి పాల్పడలేదని అలాంటి వ్యక్తిపై షర్మిల అనుచిత వ్యాఖ్యలు చేయడమేంటని ప్రశ్నించారు. 'షర్మిల గో బ్యాక్' అంటూ నినదించగా.. ప్రతిగా 'కేసీఆర్ డౌన్ డౌన్' అంటూ వైఎస్సార్‌టీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇరు వర్గాలను పోలీసులు చెదరగొట్టారు. టీఆర్ఎస్ కార్యకర్తలు పొలాల్లో దాక్కొని రాళ్లతో వాహనాలపై దాడి చేశారు. షర్మిలను అరెస్టు చేశాక కూడా, క్షమాపణలు చెప్పాలంటూ నినాదాలు చేశారు.



**పోలీసుల ప్రేక్షక పాత్ర**

ఉదయం నుంచి పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఉందని పసిగట్టిన పోలీసులు, ఆ తర్వాత చర్యలపై దృష్టి సారించలేకపోయారు. షర్మిల పాదయాత్రను విరమించుకోవాలని సూచించారే తప్ప, పాదయాత్రను అడ్డుకోవడానికి బయలుదేరిన టీఆర్ఎస్ అనుచరులను నిలువరించలేకపోయారు. క్యారవాన్ సమీపంలోకి వచ్చిన కార్యకర్తల చేతిలో రాళ్లను చూసిన పోలీసులు చెదరగొట్టారు. కానీ, వారిని అరెస్టు చేయకపోవడంపై షర్మిల విరుచుకుపడ్డారు. పోలీసులు కావాలనే పాదయాత్రను అడ్డుకోవడానికి ఆందోళనకారులకు వత్తాసు పలికారని ఆరోపించారు. పోలీసులు మాత్రం పరిస్థితి అదుపు తప్పుతుందనే ఉద్దేశంతోనే అరెస్టు చేసినట్లు చెబుతున్నారు.

## టిఆర్ఎస్‌కు డేరింగుల కృష్ణ రాజీనామా

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వైఖరి వల్లే మనస్థాపం**

**ఆత్మగౌరవం కోసమే పార్టీ వీడుతున్నా**



రంగారెడ్డి, వార్త మిర్రర్ : ఎల్బీనగర్ నియోజకవర్గం తెరాస సీనియర్ నాయకులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రధాన అనుచరుడు డేరంగుల కృష్ణ తెరాస పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మ గౌరవాన్ని సంపుకొని పార్టీలో ఉండలేనని ఆయన పేర్కొన్నారు. తాను 27 సంవత్సరాలుగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వెంట ఉండి ఆయన ఆదేశాలను తూచా తప్పకుండా పనిచేస్తూ విధేయుడుగా పని చేశానని గత సంవత్సర కాలం నుండి తనను అనేక సందర్భాల్లో బాధపడే విధంగా మాట్లాడాడని ఆయన పేర్కొన్నారు. ఎల్బీనగర్ తెరాస ఇంచార్జ్ రామ్మోహన్ గౌడ్ జనవరి 26న నందనవనంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా తాను ప్రక్కనే ఉన్న కాలనీలో జెండా ఎగరవేయడానికి వెళ్లి మధు అనే తేరాస నాయకులు లేకపోవడంతో తాను అక్కడ నిలిచి ఉండడం గమనించిన రామ్మోహన్ గౌడ్ తనను పిలిచి జెండా ఎగరవేయడం, తన సొంత గ్రామం నుండి తమ కులస్తులు వచ్చినప్పుడు రామ్మోహన్ గౌడ్ వద్దకు వెళ్లి మాట్లాడడం తన సొంత గ్రామంలో మూడు కోట్ల కాంట్రాక్టు నేను చేస్తుండగా వాహనాలను సీల్ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఇలా చేస్తున్నారు అధికారులకు చెప్పమని కోరగా రామ్మోహన్ గౌడ్ ను అడిగి చేయించుకోమని సమాధానం ఇచ్చారని తెలిపారు. తాను పార్టీలో ఇమడలేక పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ తనను నమ్ముకొని పనిచేస్తున్న వారందరితో కలిసి సమావేశం ఏర్పాటు చేసి తీసుకుంటానని తెలిపారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి

**హైదరాబాద్ టీజీవో అధ్యక్షుడు ఎంబి కృష్ణా యాదవ్**

హైదరాబాద్, వార్త మిర్రర్ : సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది, మహాత్మా జ్యోతిబా పూలే 132వ వర్ధంతి మల్లాపూర్ లోని ఎలిఫెంట్ ట్రీ పార్క్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు మన్నెబోయిన కృష్ణ యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే అణగారిన వర్గాల కోసం చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో అంజయ్య. ఎం బి దుర్గా మాధవి యాదవ్. ఏ కృష్ణ యాదవ్. కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా జ్యోతి బాపులే వర్ధంతి

హైదరాబాద్, వార్త మిర్రర్ : మహాత్ములకే మహాత్ముడు మహాత్మ జ్యోతిబాపూలే 132వ వర్ధంతి పురస్కరించుకొని ఈరోజు మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ఏ రాజేశ్వర్ యాదవ్ అర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ,పూలె తన జీవితకాలంలో ఈ దేశానికి చెప్పలేనన్నీ సేవలు ఎన్నో అందించారన్నారు. అందులో ముఖ్యంగా స్త్రీలకు విద్య , అస్పృశ్యత అంటారని తనం పైన తాను చేసిన పోరాటం అనేది నేటికీ మరువలేనిదని తెలిపారు. అట్టడుగువర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎం.కుమార్,సి సుదర్శన్ ,రవి చారి,ఎం.కిషన్ ,సాయి వర్ధన్ తడితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకంపై రేపు ఉన్నతస్థాయి సమీక్ష



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే రెండో దఫా కంటి వెలుగు పథకం అమలుపై వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. రేపు ఉదయం 10:30 గంటలకు ఎంసీ హెచ్ఆర్డీలో జరగబోయే ఈ సమావేశంలో అన్ని జిల్లాల డీఎంహె చ్వోలు, డిప్యూటీ డీఎంహెచ్వోలు పాల్గొననున్నారు. జనవరి 18వ తేదీ నుంచి కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ఆదేశించిన నేపథ్యంలో, యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టారు. కంటి వెలుగు పథకాన్ని తొలిసారిగా 2018, ఆగస్టు 15న మెదక్ జిల్లా మల్కాపూర్‌లో సీఎం కేసీఆర్ ప్రారంభించిన విషయం విదితమే. అయితే.. ఈ పథకం ఐదు నెలల పాటు కొనసాగింది. కంటి వెలుగు కోసం ప్రభుత్వం రూ.106 కోట్లు ఖర్చు చేసింది కూడా. అయితే.. పథకంలో భాగంగా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కళ్లద్దాలతో పాటు మందులు కూడా పంపిణీ చేసింది ప్రభుత్వం.

# సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే

- జిల్లెల రవి యాదవ్ -

**వార్తా మిర్రర్, మల్కాజ్ గిరి:** మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా సైనిక్ పురి మరియు గౌతం నగర్ చౌరస్తాలో పూలే విగ్రహాన్నికి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవి యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త ,స్వాతంత్ర్యానికి పూర్వమే సాంఘిక వ్యవస్థలో సంస్కరణల కోసం పోరాడి, వెనుకబడిన కులాలలో చైతన్యం నింపిన ధైర్యశాలి పూలే అన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారంటే ఆరోజు బాలికా విద్య కోసం పూలే దంపతులు చేసిన పోరాటమే కారణమని కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారని తెలిపారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాదిఅని సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందిచాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేయాలని కొరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బక్క నాగరాజు, సర్వేశ్ యాదవ్, ఆర్.మణి రత్నం, వెంకటేష్, వడ్డెర రాజు, శివ గౌడ్, డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్‌రావు, గణ, శివకుమార్, చందు, సంతోష్ కుమార్, ఆనంద్ గౌడ్, గుంకి ప్రకాష్, వెంకట్ యాదవ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## హెలికాప్టర్లో వచ్చే ముఖ్యమంత్రిని ఎవరు అడ్డుకుంటారని ఈ అక్రమ అరెస్టులు




**మిర్యాలగూడ, వార్త మిర్రర్:** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం లోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటు పనులను పరిశీలించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు వస్తున్న సందర్భంగా మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు ముందు జాగ్రత్తలో భాగంగా ఆదివారం రాత్రి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, గంధం రామకృష్ణ ,మంత్రాల రుణాల్ రెడ్డి, గుంజ శ్రీనివాస్ చల్ల వెంకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు తదితరులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ అక్రమ అరెస్టుల గురించి ఫ్లోర్ లీడర్ బి ఎల్ ఆర్ మాట్లాడుతూ అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా విడ్డూరంగా ఉన్నదని అన్నారు. హెలి కాప్టర్‌లో వచ్చి పవర్ ప్లాంట్‌లో దిగుతున్నటువంటి సీఎం కేసీఆర్‌ను ఎవరు అడ్డుకుంటా రని పోలీసులు అత్యుత్సాహంతో నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టు చేశారని ,ఇది రాక్షస పాలన కు నిదర్శనమని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అక్రమాల ను ఎండగట్టడం కాంగ్రెస్ నాయకుల పాపమా అని, అదేవిధంగా దామరచర్ల రైతులకు పోడు భూములు ఇప్పించాలని, పవర్ ప్లాంట్‌లో భూమిని కోల్పోయినటువంటి నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని, పవర్ ప్లాంట్‌లో ఉన్నటువంటి పైస్థాయి ఉద్యోగాల నుండి కింది స్థాయి ఉద్యోగాల వరకు స్థానికులకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చాలా శోచనీయమని 30 వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ యాదాద్రి పవర్ స్టేషన్ మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా కాబోతుందని ఇందులో ఉన్నటువంటి అన్ని ఫెయిల్యూర్సును కప్పిపుచ్చడానికే ఈరోజు సీఎం కేసీఆర్ పవర్ ప్లాంట్ అధికారులతో సమీక్ష పేరుతో డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అడ్డు చెబుతుందని మాయ మాటలు చెబుతూ పవర్ ప్లాంట్ మొదలుపెట్టి ఇప్పటికే ఏడేళ్లు అవుతున్నప్పటికీ విద్యుత్ ఉత్పాదన విషయం ఇంకా ప్రశ్నార్థకంగానే ఉందని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాధనంతో ఆటలాడుకుంటున్నాయని ఈ ప్రభుత్వాలకు చరమగీతం పాడే సమయం దగ్గర పడిందని ప్రజలు ఈ విషయాలను గమనిస్తున్నారని అన్నారు.

## పూలే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి: దేవిరెడ్డి సుధీర్



**రంగారెడ్డి రూరల్, వార్తా మిర్రర్:** మహాత్మా జ్యోతిబాపూలే 132 వ వర్ధంతి సందర్భంగా ఎల్.బి.నగర్ కామినేని హాస్పిటల్ దగ్గర ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి నాంది పలికిన గొప్ప నాయకుడు అని అన్నారు. 150 సంవత్సరాలా క్రితం స్త్రీ విద్య కోసం ఆలోచించిన అపర మేధావి అని, కులనిర్మూలన కోసం ఎన్నో పోరాటాలు చేసారు అని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఆశదీపం అని 19వ శతబ్దంలో మన దేశంలో సామజిక అసమానతల మీద పోరు చేసిన వ్యక్తి అని అన్నారు. ఆధునిక యుగంలో కులాన్ని వ్యతిరేకించిన ప్రబోధకుడు మహాత్మ జ్యోతిబాపూలే గారు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తెరాస పార్టీ సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,ఆజాద్ నిర్వాహకులు నరేశ్ చారి స్వామ శ్రీధర్ ఆనంద్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రామ్ వాటర్ బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



**రంగారెడ్డి రూరల్, వార్తా మిర్రర్:** ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో న్యూ పద్మ నగర్ కాలనీ నందు ఈ రోజు భారీ వర్షాలు కురిసినప్పుడు నీరు నిలపడి ప్రజలకు చాలా ఇబందికారంగా ఉండటం వలన వంగ మధుసూదన్ రెడ్డి యొక్క చొరవ తో ఈ రోజున న్యూ పద్మ నగర్ కాలనీ లో.21,78,000 వ్యయంతో స్ట్రామ్ వాటర్ బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులనులకు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వంగ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసినప్పుడు నీరు నిలపడి ప్రజలకు చాలా ఇబందికారంగా ఉండటం వలన వంగ మధుసూదన్ రెడ్డి యొక్క చొరవ తో వారి యొక్క సహకారం తో ఈ రోజున న్యూ పద్మ నగర్ కాలనీ లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు ప్రారంభించడం జరిగింది వర్షకాలం నేపథ్యంలో వరద స్ట్రామ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కొద్దీ మేర ఎత్తు పెంచడం వలన నీటి ప్రవాహం సాఫీగా సాగునని వరద నీటి కాల్వ పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని వర్షకాలం లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యూ పద్మనాభ కాలనీ వాసులు ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్, పద్మనగర్ కాలనీ అధ్యక్షులు ముత్యాల వీరారెడ్డి అల్లంపల్లి శ్రీనివాస్ ఆంజనేయులు నిర్మలేష్ సాయిబాబా అమర్నాథ్ సి.హెచ్.యాదయ్య నాగ బండి నాగేష్ బి.శ్రీనివాస్ రావు,శ్రీనివాస్ యాదవ్,సుధాకర్ రెడ్డి,దామోదర్ చారి,జిహెచ్ఎంసి అధికారులు డి.ఈ.ఈ రఫీ ఏ.ఈ సురేష్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజు చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి,సుంకరి రమేష్ ,లింగాల దశరథ్ పాశం శ్రీశైలం శ్రీకాంత్ శ్రీధర్ వేణురామాంజి మరియు కాలనీ వాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

- టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ -



**వార్త మిర్రర్, మల్కాజ్గిరి:** మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు నేటి తరం యువత కృషి చేయాలని టియు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ తెలిపారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భం గా సైనిక్ పురి చౌరస్తాలోని పూలే విగ్రహాన్నికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త పూలే అని స్వాతంత్ర్యానికి పూర్వమే సాంఘీక వ్యవస్థలో సంస్కరణల కోసం పోరాడి, వెనుకబడిన కులాలలో చైతన్యం నింపిన ధైర్యశాలి జ్యోతిరావు పూలే అన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారంటే ఆరోజులో బాలికా విద్య కోసం పూలే దంపతులు చేసిన పోరాటమే కారణమని పేర్కొన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి భారత సామాజిక సంస్కర్తల్లో అగ్రగణ్యుడు సమ సమాజ స్థాపనకు స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టియుడబ్ల్యూ జే అధ్యక్షుడు అమర్, మల్కాజ్గిరి ప్రధాన కార్యదర్శి గిరి గౌడ్, మాజీ అధ్యక్షుడు బద్దుల మురళీ కృష్ణ యాదవ్, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి



**రంగారెడ్డి రూరల్, వార్తా మిర్రర్:** బడుగు బలహీనవర్గాలు అణగారిన ప్రజల హక్కుల సాధన కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చరిత్రలో నిలచిపోతుందని ఎల్బీనగర్ నియోజకవర్గ తెరాస పార్టీ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ గారు పేర్కొన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గము తెరాస పార్టీ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డి తో కలిసి ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ వద్ద గల మహాత్మ జ్యోతీరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతు ప్రముఖ సంఘ సంస్కర్త సామాజికవేత్త బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పేదల అభ్యున్నతి కోరకు పూలే చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పూలే ఉత్సవ సమితి అద్యక్షులు మేడిగ శ్రీదర్ మేర కార్యదర్శి శనిగరపు స్వామి నరేష్ చారి జెనిగె విష్ణువర్ధన్ యాదగిరి గౌడ్ బాస్కర్ గౌడ్ వనమా ఆనంద్ జి.కృష్ణా రెడ్డి, రేణిగుంట్ల రఘు మధుసూదన్ రావు మేడిగ రజని తదితరులున్నారు.

## అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు
# పూలే చేసిన సేవలు చిరస్మరణీయం

- బిఆర్ఎస్ఎస్ యాదాద్రి కన్వీనర్ బద్దుల మురళీకృష్ణ యాదవ్ -



**వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి:** అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన మహిళల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని బీసీ రాజ్యాధికార సాధన సమితి యాదాద్రి భువన గిరి జిల్లా అధ్యక్షుడు బద్దుల మురళీ కృష్ణ యాదవ్ తెలిపారు. జ్యోతిరావుపూలే 131 వర్ధంతి సందర్భం గా సైనిక్ పురి చౌరస్తాలోని పూలే విగ్రహాన్నికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం పోరాడిన బహుజన తత్వవేత్త పూలే అని స్వాతంత్ర్యానికి పూర్వమే సాంఘీక వ్యవస్థలో సంస్కరణల కోసం పోరాడి, వెనుకబడిన కులాలలో చైతన్యం నింపిన ధైర్యశాలి జ్యోతిరావు పూలే అన్నారు. మహిళలు పురుషులతో పాటు సమాన మని మహిళలు అన్ని రంగా లలో రాణించాలని బాలికా విద్య కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి భారత సామాజిక సంస్కర్తల్లో అగ్రగణ్యుడు సమ సమాజ స్థాపనకు స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టియుడబ్ల్యూ జే అధ్యక్షుడు అమర్, మల్కాజ్గిరి ప్రధాన కార్యదర్శి గిరి గౌడ్, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రజాసంకల్ప యాత్రను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం

- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ -



**యాదాద్రి వార్త మిర్రర్:** భారతీయ జనతా పార్టీ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు సుద గాని హరి శంకర్ గౌడ్ పాల్గొన్నారు. బూర నర్సయ్య మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రజా సంకల్ప యాత్రని పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పల్లె రంగారెడ్డి దినేష్ కుల చారి స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రాలు వేరైనా సగరులమంతా అన్నదమ్ములమే

- రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర -



**యాదాద్రి వార్త మిర్రర్:** తెలుగు రాష్ట్రాల సగర సోదరులంత కలిసి గాజుల రామారం, దేవేందర్ నగర్ పరిసర ప్రాంతాల సగర బంధువులంత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేసిన సభలో ముఖ్య అతిథిగ విచ్చేసిన రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ప్రాంతాలుగా విడిపోయిన మనమంతా అన్నదమ్ములుగ కలిసుందామని పిలుపు నిచ్చారు... గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం పరిధిలో అధ్యక్షులుగా ఉప్పరి శ్రీనివాసు సగరని అధ్యక్షులుగా ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగినది. ముఖ్య సలహాదారులుగ అస్కని వెంకటస్వామి సగర,గౌరవాధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజనేయులు సగర,గౌరవ సలహాదారులు కె.మల్లికార్జున సగర,ప్రధాన కార్యధర్షి ఉప్పరి రామచంద్రుడు సగర,కోశాధికారి ఉప్పరి మౌలాలి సగర,ఉపాధ్యక్షులు ఉప్పరి బాలచంద్రుడు సగర, సంయుక్త కార్యదర్శి నాగారాజు సగర లతో కమిటీ ఏర్పాటుచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం సలహాదారులు కే.పి రామ్ సాగర్, ప్రధాన కార్యధర్షి గౌరక్క సత్యంసగర,మహిళ ఉపాధ్యక్షు రాలు కర్నే సరిత సగర, సగరలుపెద్ద సంఖ్యలో తెలుగు రాష్ట్రాల మహిళలు, యువకులు, సగర బంధువులంతా పాల్గొన్నారు.

## అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**రంగారెడ్డి రూరల్, వార్తా మిర్రర్:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడం గ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామం భాగ్యనగర్ రైతు సహకార సంఘం చైర్మన్ గురు స్వామి మర్రి నరసింహారెడ్డి ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొనారు తెలంగాణ రాష్ట్ర కష్టసుఖాలు తెలిసినవాడు బడుగు బలహీన వర్గాలలో అందరినీ కలిపి సమన్యాయం చేసేవాడు ఏ రాష్ట్రంలో కూడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అవలంబిస్తున్న గౌరవ ప్రదాత మరోసారి ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కావాలని మనస్ఫూర్తిగా అయ్యప్ప స్వామిని వేడుకున్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు సహకార బ్యాంక్ డైరెక్టర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా
# ప్రజా సంగ్రామ యాత్ర చేసి తీరుతాం

- రాష్ట్ర బిజెపి నాయకులు సదగాని హరిశంకర్ గౌడ్ -



**యాదాద్రి వార్త మిర్రర్:** బండి సంజయ్ పాదయాత్ర అంటేనే తెలంగాణ ప్రభుత్వం వణుకుతుంది అని అన్నారు బండి సంజయ్ ఐదో విడత మహా సంగ్రామ యాత్ర కు ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించిన ప్రజా సంగ్రామ పాదయాత్ర చేసి తీరుతామని అన్నారు హరి శంకర్ గౌడ్ కెసిఆర్ నియంతత్వ కుటుంబ పాలనకు అవినీతి విముక్తి కోసం. పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు ప్రతి బిజెపి కార్యకర్త రాష్ట్రంలో బిజెపి జండా ఎగరడానికి సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పట్టణ పురగిరి క్షత్రియ( పెరిక ) నూతన కమిటీ ఎన్నిక




హుజూర్ నగర్ నవంబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణ పురగిరి క్షత్రియ వనబోజన కార్యక్రమం ఆదివారం సాంబయ్య సర్ తోటలో జరిగింది. అల్పాహారం,పిల్లలకు పెద్దలకు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటలు, పాటలతో ఆనదంగా గడిపారు. తదనంతరం పట్టణ పురగిరి క్షత్రియ నూతన కమిటి ని ఈకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కీత సుధాకర్ అధ్యక్షులు గా ,పోతురాజు రమేష్ బాబు ప్రధాన కార్యదర్శిగా, వలిశెట్టి చెన్నయ్య కోశాధికారిగా ,కీత మధు,ముత్తినేని కృష్ణ ఉపాధ్యక్షులు గా ,నెమ్మని రాణి ,అతి శ్రీలత సహాయ కార్యదర్శి లు గా మరో అయిదు మంది కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు కీత వెంకటేశ్వర్లు ,దొంగరి వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి పిచ్చయ్య,పిన్నని కొటేశ్వ రావ్,ఆత్తి వెంకటేశ్వర్లు,పిన్నని దళపతి, జుట్టుకొండ సత్యనారాయణ,కీత మధు, మడత నపల్లి నర్సింహారావు, కీత శ్రీనివాసరావు,బెక్కం శ్రీనివాస్ గన్న నరసయ్య , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పిస్తున్న ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ

చిట్యాల వార్తా మిర్రర్: మహిళలకు విద్యావకాశాలు కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. చిట్యాల లో ఐద్వా, కెవిపియస్ ల ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల లు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ కుల వివక్షత అంటరాని తనం పై పోరాటం చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసిన మహానుభావుడు పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు ఈసం రాజు, జిట్ట యాదయ్య, మహిళా సంఘం నాయకురాలు కందుల అనిత, సిలివేరు లింగమ్మ, ఉమా, పాల కావేరి, ప్రశాంతి, కావ్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపల్ పరిధిలో సామ లక్ష్మీ పాపి రెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర మరియు (శాంతినగర్ ) రావులగూడెం వెళ్లే దారిలో 2,31,00000 లక్షల శంకుస్థాపన శిలాఫలకాలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి ఇచ్చిన వెంకట్ రెడ్డి మార్కెట్ చైర్మన్ ఆది మల్లయ్య డి ఈ ఈ మనోహరి మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి మే0డే సైదులు ,వనమా వెంకటేశ్వర్లు ,గుండెబోయిన సైదులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్ బెల్లి సత్తయ్య ,కోనేటి కృష్ణ సిల్వర్ మౌనిక శేఖర్ ,జిట్ట పద్మ బొందయ్య జమాండ్ల జయమ్మ, శ్రీనివాస్ రెడ్డి జడల పూలమ్మ ,మల్లయ్య రేముడల లింగస్వామి ,ఎండి షూకూర్ ,రుద్రవరం యాదయ్య వరకాంతం రాజిరెడ్డి ,శీల సత్యనారాయణ ,కాకులారం బోర్ర రెడ్డి ,చిత్రకట్టి ప్రవీణ్ ,జిట్ట రమేష్ ఎండి ముబిన్ ,ఎలిమినేటి రవీందర్ రెడ్డి మరియు కాలనీవాసులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సీఎం పర్యటన దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

చిట్యాల వార్త మిర్రర్: దామరచర్ల మండలంలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సందర్శనకు సిఎం కేసిఆర్ సోమవారం విచ్చేస్తున్న సందర్భంగా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహ చిట్యాల మండల ఓబీసీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు జంపాల వెంకన్న తాళ్ళ వెళ్ళాం గ్రామశాఖ అధ్యక్షుడు చిలకడిమెట్ల సైదులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాల్యాల నరేంద్ర పటేల్ , రామారావు,విజయ్ తదితరులు పాల్గొన్నారు



## చలమల్ల యువసేన విద్యార్థులకు మెటీరియల్ పంపిణి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలంలోని సర్వేలు గ్రామంలో చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాలుగు అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు విద్యకు సంబంధించిన మెటీరియల్ అందించారు.పేద విద్యార్థుల విద్యకు సంబంధించి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని చలమల్ల కృష్ణా రెడ్డి యువసేన సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్,మాజీ ఎంపిటిసి షేక్ షబ్బీర్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శ్రీరామోజు హరికుమార్, బొల్ల మల్ల సత్యనారాయణ, వార్డు మెంబర్ వెల్లంకి రాజశేఖర్, గుండె రాజేష్, బోయ నరసింహ చెరకు నరేష్ ,ఎస్కే జమాల్, చిలక రాజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 28 : చుక్క రామయ్య స్కూల్ జగిత్యాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినిలను అవగాహన కార్యక్రమం జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ టీం ఇన్చార్జి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, ఆధ్వర్యంలో చుక్క రామయ్య స్కూల్ జగిత్యాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 7330711080 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పొక్సో ఆక్ట్, ఈవిటీజింగ్, ర్యాగింగ్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిల వేధింపులు, పై అవగాహన కల్పించారు. యొక్క కార్యక్రమంలో షీ టీమ్ ఏ ఎస్ ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత, ప్రిన్సిపల్ శివరామకృష్ణ, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# అందరికీ సమానమైన న్యాయమైన విద్యను అందించాలి




మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా ఐదవ మహాసభల్లో ఎడ్ల సైదులు గారి అధ్యక్షతన జరుగుతున్న ప్రతినిధుల సభలో అన్ని మండలాల నుండి టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు చర్చల్లో పాల్గొని వివిధ తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి గారు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయుల కొరతతోనే కాకుండా బోధనేతర సిబ్బంది, పారిశుధ్యం కార్మికులు లేక నిర్లక్ష్యానికి గురవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి వీటిని వెంటనే అన్ని క్యాడర్లకు ప్రమోషన్లు చేపట్టాలి ద్వారా తర్వాత ఏర్పడిన ఖాళీలను కొత్త నియామకాల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలల పారిశుద్ధ్యం ను స్థానిక సంస్థలకు వదిలి వేయడం ద్వారా పాఠశాలలో పారిశుధ్యం దిగజారింది కావున పాఠశాలలో ప్రత్యేకమైన సర్వీస్ పర్సన్లను నియమించాలని కోరారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇవ్వడం, బదిలీలు చేపట్టడం, నియమకాలు చేయడం వల్ల కేవలం ఉపాధ్యాయులకు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తున్నది కానీ ఇది పూర్తిగా అవాస్తవం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు న్యాయమైన విద్య అందించడానికి తోడ్పడుతుంది కావున ప్రభుత్వం ఇప్పటికైనా ప్రమోషన్ల బదిలీల షెడ్యూల్ ప్రకటించి తద్వారా ఏర్పడిన ఖాళీలను నూతన నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు గారు మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహనకు ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి గ్రాంట్లు విడుదల చేయలేదని కనీసం చాక్ పీసులకు కూడా నిధులు లేవు అని వెంటనే గ్రాంట్లు విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

రెండవ రోజు జరుగుతున్న ప్రతినిధుల సభలో వివిధ తీర్మానాలు చేయడం జరిగింది. 1. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను పూర్తిస్థాయిలో వెంటనే అమలు చేయాలి ప్రభుత్వ విద్యారంగానే బలోపేతం చేసి విద్యను పూర్తిగా ప్రభుత్వ రంగంలోని నిర్వహించాలి. 2. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి తరగతికి ఒక తరగతి గదిని మరియు ఉపాధ్యాయుని కేటాయించాలి. 3. సిపిఎస్ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి 4. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించాలి ఈలోగా మేనేజ్మెంట్ వారిగా ప్రమోషన్ ఇవ్వాలి పర్యవేక్షణ విధానాన్ని మెరుగుపరచాలి బదిలీలు అంతర్ జిల్లా బదిలీలు చేపట్టాలి. 5. స్పెషల్ టీచర్లకు ఇంక్రిమెంట్ల మంజూరి. 6. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ విడుదల చేయాలి జీరో వన్ జీరో కింద వేతనాలు చెల్లించాలి, బదిలీలు చేయాలి.

7. కేజీబీలలో మహిళ సిబ్బందికి ప్రసూతి సెలవు 180 రోజులకు పెంచాలి. 8. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్నటువంటి కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ పార్ట్ టైం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. 9. విద్య వైద్య రంగాలను పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నిర్వహించి అందరికీ సమానమైన నాయనమైన విద్యను ఉచితంగా అందించాలి. 10. 317 జీవో ద్వారా నష్టపోయిన టీచర్లకు న్యాయం చేయాలి మరియు స్పౌజ్ బదిలీలను చేపట్టాలి లాంటి 33 తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. రెండవ రోజు జరుగుతున్న ప్రతినిధుల సభలో టీఎస్ నల్లగొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని అధ్యక్షులు ఎడ్ల సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, నాగమణి గార్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి, అరుణ, కోశాధికారి శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నల్ల నరసింహ, జిల్లా కార్యదర్శి మరియు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేసిన వడ్డెర సంఘం నాయకులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ వడ్డెర కులస్తులను ప్రభుత్వం ఎస్టి జాబితాలో చేర్చాలని మా సంఘాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు.అలాగే ప్రభుత్వం వడ్డెర బంధు కూడా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వరికుప్పల శ్రీను,ప్రధాన కార్యదర్శి ముద్దంగుల రవికుమార్, ఉపాధ్యక్షులు ఓర్సు ముత్యాలు,నియోజకవర్గ సభ్యులు వరికుప్పల మల్లేష్, సర్వేల్ గ్రామ శాఖ అధ్యక్షులు వరికుప్పల యాదగిరి, నరసింహ,చంద్రయ్య,కృష్ణ, మైసయ్య,వీరేష్,లక్ష్మణ్, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# జ్యోతిరావు పూలే కి ఘనంగా కొవ్వొత్తులతో నివాళి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 132వ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే బాలికల విద్య కోసం మహిళల హక్కుల కోసం మార్గదర్శకుడయ్యాడని అన్నారు.అభాగ్యులైన పిల్లల కోసం మొట్టమొదటి హిందూ అనాధాశ్రమం స్థాపించిన ఘనత ఆయనకు దక్కిందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం పూలే పని చేశారని కొనియాడారు.బడుగు బలమైన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారిక కోసం కృషి చేసిన మహానీయుడు ప్రపంచానికే జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శమని చెప్పొచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఘనం నరసింహ కురుమ, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రోళ్ల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్,సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చిలువేరు అంజయ్య సర్వేల్ మాజీ సర్పంచ్ ఈసం సోమేశ్వర్, కత్తుల నరసింహ, ఉప్పల శీను, పాలకూర సతీష్, మాధగోని బాలరాజ్ గౌడ్, ఉప్పల్ ఆంజనేయులు, గుణగంటి రాజు, ఈసా ఖాన్, సిలువేరు బుగ్గ రాములు, రేవనపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు





## విద్యారంగాన్ని గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలో ప్రైమరీ స్కూలను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ మాట్లాడుతూ. పరకాల పట్టణంలో ప్రైమరీ స్కూల్ దళితవాడ మేదరివాడ రెండు స్కూల్లో ఒక్క దగ్గరే నడుస్తున్నాయి విద్యార్థులు రూములు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే స్కూల్లో అంగన్ బడి ఉంది దానిని వెంటనే తొలగించాలి విద్యార్థులు కోరారు.విద్యార్థులకు రెండు రూములు ఏర్పాటు చేయాలి వెంటనే అదేవిధంగా పరకాల పట్టణంలో ఉన్న.ఎంపీపీ ఎస్ స్కూలుకు వెళ్లిఅక్కడ సమస్యలు తెలుసుకున్నారు. స్కూల్లోఅన్నం తిన్న తర్వాతకనీసం చేతులు శుభ్రం చేసుకోవడానికి వాటర్ లేని పరిస్థితి ఉంది టాయిలెట్స్ బాత్రూమ్స్ లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కళ్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు మడికొండ ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, బొచ్చు శివ, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన తూప్రాన్ పేట్ సర్పంచ్ చక్రం జంగయ్య

చౌటుప్పల్ వార్త మిర్రర్: హైవే విస్తరణలో ఇండ్లు వ్యవసాయ భూములను కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని తూప్రాన్ పేట గ్రామ సర్పంచ్ చక్రం జంగయ్య సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేల సత్పాతి కి వినతి పత్రం అందజేశారు.అనంతరం సర్పంచ్ జంగయ్య మాట్లాడుతూ తూప్రాన్ పేట, గ్రామానికి చెందిన ఇండ్లు, రైతుల వ్యవసాయ భూములు, జాతీయ రహదారి విస్తీర్ణంలో కోల్పోతున్నారని.ఎంతోకాలంగా భూమిని నమ్ముకుని బ్రతుకుతున్న రైతులకు, గృహాలు కోల్పోతున్న బాధితులకు, ప్రభుత్వం నుండి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశామన్నారు. అంతేకాకుండా గ్రామంలో పెండింగ్లో ఉన్న పెన్షన్లను వెంటనే అమలు చేయాలని మరో వినతి పత్రం అందజేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బక్కతట్ల లింగస్వామి యాదవ్, జంగారెడ్డి, వద్ది మంజుల రాజు, రైతులు యాదగిరి రెడ్డి, వద్ది రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమనగల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆఫీస్ ప్రారంభోత్సవం



**అమనగల్, వార్త మిర్రర్ న్యూస్, నవంబర్ 28:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజక వర్గం ఆమనగల్ పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ ఆఫీస్ ను ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి సుభాసిని మరియు పౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి నవీన రెడ్డి ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ సేవలు నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు చేరేందుకు ప్రజలందరికీ అనుకూలంగా అందుబాటులో ఉండే విధంగా అఫిస్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి, జైపాల్ రెడ్డి కల్వకుర్తి మండలం నుండి తర్నికల్ ఎంపిటిసి పవన్ కుమార్ రెడ్డి నిజాముద్దీన్ జీడిపల్లి ఉపసర్పంచ్ కాజా, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బ్రహ్మాచారి ఆమనగల్ మండలం నుండి మెడికల్ షాప్ పాపిశెట్టి రాము చెన్నంపల్లి సర్పంచ్ శ్రీను, సింగంపల్లి సర్పంచ్ నరసింహ, మాజీ సర్పంచులు శ్రీరాములు పర్వతాలు తలకొండపల్లి నుండి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు రామస్వామి, నరేంద్ర గౌడ్, శ్రీశైలం, రాము, రాజు కడ్తాల్ మండలం నుండి అనుమాస్పల్లి సర్పంచ్ శంకర్, ఎక్వాయిపల్లి ఎంపిటిసి ఉమావతి, యాదగిరి, రఘు కరుణాకర్ గౌడ్ మాడ్గుల మండలంలోని కలకొండ సర్పంచ్ రవీందర్ రెడ్డి, కుభ్య తండా హరిలాల్ నాయక్ ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్. రమేష్ నాయక్.కొండల్ యాదవ్. రాహుల్ నాయక్. సురందేర్ రెడ్డి. తిరుపతి వార్డ్ నెంబర్. జగన్. గొడుగు మల్లయ్య. శ్రీనివాస్ రెడ్డి. మాజీ సర్పంచ్ శ్రీరాములు. గన్నోజ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం

**- సీఎంఆర్ఎఫ్ వరం చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి -**



**రంగారెడ్డి రూరల్, వార్తా మిర్రర్:** రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం బాచుపల్లి గ్రామానికి చెందిన కత్తుల జంగయ్య ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.60,000 వేల చెక్కును రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి సర్పంచ్ యాలల శ్రీనివాస్ నాగుల రమేశ్ తో కలసి వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేదల పాలిట వరం అనారోగ్యంతో ఆసుపత్రి పాలై వైద్యం చేయించుకోని ఆర్థికంగా నష్టపోయి ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని అన్నారు. సీఎం అందజేస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎగిరిశెట్టి జీవన్,మర్యాద రాంచెంద్రా రెడ్డి,యాలాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆలయ ఏర్పాటుకు మండల విశ్వబ్రాహ్మణుల కృషి

**దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించేందుకు తీర్మానించిన విశ్వబ్రాహ్మణులు**

**వార్త మిర్రర్, జడ్చర్ల:** శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయాన్ని రాజాపూర్ మండల కేంద్రంలో నిర్మించేందుకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు ముందుకు వచ్చారు. సోమవారం ఈ మేరకు రాజాపూర్ మండల కేంద్రం సమీపంలో గల శ్రీ సాయిబాబా ఆలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బ్రహ్మంగారి ఆలయ నిర్మాణ విషయమై చర్చించినట్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తెలిపారు. నేడు పలువురు దాతలు ముందుకు వచ్చి 1,50,000 బ్రహ్మంగారి ఆలయ నిర్మాణానికి సహ కారం అందజేసినట్లు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పేర్కొన్నారు. మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు రంగనాథంచారి, రామాచారి, లక్ష్మణ్ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు కమ్మరి గణేష్‌చారి, ఉపాధ్యక్షులు వడ్ల బుచ్చయ్యచారి, ప్రధాన కార్య దర్శి శ్రీహరిచారి, గౌరవాధ్యక్షులు కమ్మరి సతీష్ చారి,బ్రహ్మయ్య చారి, రాములు చారి, శివ ప్రసాద్ చారి,మాధవులు చారి, శ్రీధర్ చారి, రామకృష్ణ చారి, రాజేష్ చారి, యాదగిరి చారి, సత్యనారాయణ చారి, కృష్ణయ్య చారి, బ్రహ్మయ్య చారి, రాజేష్ చారి, అనిల్ చారి, అశోక్‌చారి,లక్ష్మయ్య చారి, పంచాక్షరి చారి,వాసు చారి, గోపాల్ చారి, రఘు చారి, ట్రాక్టర్ మెకానిక్ గోపి చారి, సత్యం చారి, టైలర్ చారి, పవన్ చారి తదితరులు పాల్గొన్నారు.



## పేదల కోసం తహసిల్దార్ కార్యాలయం ముందు
# ధర్నా చేపట్టిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి, వార్త మిర్రర్ న్యూస్, నవంబర్ 28:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో 2000-2001 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన ఇండ్ల స్థలాలను వెంటనే లబ్ధిదారులకు పంపిణి చేయాలని తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గతంలో 5 మరియు 6 సర్వే నంబర్ లో 287 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగింది భూమిలో ప్లాటింగ్ చేసి లబ్ధిదారులకు ఇండ్లు కట్టుకునే అవకాశం ఇవ్వాలని లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గతంలో తలకొండపల్లి హనుమాన్ దేవాలయ కమిటీ ఎందరో పెద్దల సహకారంతో ఇట్టి భూమిని ఖరీదు చేసి హాస్పిటల్ ,మండల పరిషత్ కార్యాలయం,మహిళా సమాఖ్య భవనం,కస్తూర్బా పాఠశాల,తహసీళ్ళ కార్యాలయం,పశువుల దవాఖాన ఇలా పలు కార్యాలయాల నిర్మాణానికి మరియు గ్రామంలోని పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించుట కొరకు భూమిని ఖరీదు చేసి ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. అట్టి భూమిలో ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు కూడా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది.కావున అట్టి భూమిని పంచి



లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,సర్పంచులు లలిత జ్యోతయ్య,లక్ష్మణ్ నాయక్ ,ఎంపిటీసిలు హేమ రాజు,రమేష్,సోని లక్యా,ఉప సర్పంచ్ అనిల్,సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్,యాదయ్య,మాజీ డైరెక్టర్ పాండు,వార్డ్ మెంబర్లు, నాయకులు, మహిళలు, యువకులు వెంకటేష్ మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బిర్లా అయిలయ్య సమక్షంలో ఆలేరులో
## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**యాదాద్రి వార్త మిర్రర్:** ఆలేరు పట్టణంలోని పలు వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. ఆలేరు పట్టనంలోని 9,10వార్డుల నుండి టీపీసీసీ మేంబర్-ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య సమక్షంలో పార్టీ లోకి చేరారు...ఈ కార్యక్రమంలో మాండల పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు..ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ.కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,వారి ఇంట్లో మంత్రం అందరికి పదవులు వచ్చాయని అన్నారు... ఆలేరు నియోజకవర్గంలో అనేక రకాల సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. ఆలేరులో ముఖ్య మైన సమస్య అండర్ పాస్ బ్రీడ్జ్ ఈ బ్రీడ్జ్ నిర్మాణం కోసం మన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాలా సార్లు నిరసన వ్యక్తం చేశామని అన్నారు..అలాగే అనేక గ్రామాలకు ఆలేరు పట్టణానికి ఉండే ప్రధాన రహదారి లో వాగు ప్రవహిస్తూ ప్రమాదాలు జరిగిన వాటి పై బ్రీడ్జ్ లు నిర్మాణమ్ చేయకపోవడం వారి అభివృద్ధికి నిదర్శనమ్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మన బ్రతుకులు మారుతాయని అన్నారు...మీకు ఏ సమస్య ఉన్న నేను మీకు అండగా ఉంటానని..మీరు కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండాలని బీర్ల అయిలయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు టౌన్ అధ్యక్షుడు ఎజాజ్,సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి,మహిళ అధ్యక్షురాలు పాము అనిత,వర్కింగ్ ప్రసిడెంట్ సిరిగిరి సాగర్,మాజీ ఎంపీటీసీ జైయిన్ ఉద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు ఉప్పలయ్య,పట్టణ కార్యదర్శి మల్లెళ్ల శ్రీకాంత్,యూత్ జిల్లా నాయకులు అజయ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లోకేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో
## నేషనల్ ఎడ్యుకేషన్ డే సెలబ్రేషన్




**రంగారెడ్డి రూరల్, వార్తా మిర్రర్:** మైనార్టీ వెల్ఫేర్ డే నేషనల్ ఎడ్యుకేషన్ డే సెలబ్రేషన్‌ను తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో చంద్రాయన్ గుట్ట గర్ల్స్-1 లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో అసిస్టెంట్ సెక్రటరీ యూసుఫ్ అలీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో చంద్రాయన్ గుట్ట గర్ల్స్-1 విద్యార్థినిలు బాగా చదువుకొని స్కూల్ పేరు నిలబెట్టాలని అన్నారు ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి ఉపాధ్యాయురాల్లో పిఈటి వాడెన్, విద్యార్థినిలు పాల్గొన్నారు,

## ఆమనగల్‌లో జ్యోతిరావు పూలే 129వ వర్ధంతి

**- పేదల పెన్నిధి ప్రజా సేవకుడు పాపిశెట్టి రాము -**




**అమనగల్, వార్త మిర్రర్ న్యూస్, నవంబర్ 28:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా జ్యోతిరావు పులే వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివా ళులర్పించిన ప్రజా సేవకుడు పాపిశెట్టి రాము ఈ కార్యక్రమంలో వస్పుల జంగయ్య. గుర్రం కేశవులు మాజీ సర్పంచ్. తిరుపతయ్య. సుధాకర్. భీమయ్య. సాయిలు. పరమేష్. మహేష్. యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చైర్‌పర్సన్ పుట్టినరోజు వేడుకలు

**వార్తమిర్రర్ ప్రతినిధి, హుజూర్‌నగర్, నవంబర్ 28:** పురపాలక సంఘం, హుజూర్ నగర్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి జన్మదిన వేడుకలు పురపాలక సంఘ కార్యాలయములో ఘనంగా నిర్వహించటం జరిగినది. పురపాలక సంఘ మెప్మా సిబ్బంది కార్యాలయములో కేక్ కట్ చేయించడం జరిగినది. గెల్లి అర్చన రవి పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘ కమీషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వరరావు వార్డు కౌన్సిలర్లు, పురపాలక సంఘ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఆర్‌పిలు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం

**వార్త మిర్రర్, జడ్చర్ల:** రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామంలో కమ్మరి పెంటమ్మ(56) అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి మృతికి సంతాపం తెలిపి, ఆర్థిక సాయన్ని ప్రకటించిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం మృత్యుడి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5000/-రూపాయలు చెప్పున ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, శశిధర్, వార్డు సభ్యుడు రాదాకృష్ణ, ఆంజీ, ప్రవీణ్ చారి, మల్లేష్, యదయ్య చారి, రాజుచారి టీఆర్ఎస్ నాయకులు, యువసేన నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



### కడ్తాల్ మండల కేంద్రంలో
## మహాత్మ జ్యోతిరావు పూలే 129వ వర్ధంతి

**- ఎమ్మెల్యే, జెడ్పిటిసి పిపిసిఎస్ -**



**కడ్తల్, వార్త మిర్రర్ న్యూస్, నవంబర్ 28:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 129వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సహా పలువురు బిసి నేతలు పూలే విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పిటిసి మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురౌతున్న బడుగు, బలహీనవర్గాల ప్రజలకు మహాత్మ జ్యోతి రావు పూలే అండగా నిలిచాడని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు ఎంతో అవసరమని పాఠశాలలను రూపొందించిన మహానీయుడు వారు గుర్తుచేశారు. స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసినమహనీయుడని అన్నారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాడని తెలిపారు. ఆ మహాత్ముడు శారీరకంగా అందరికీ దూరమై నేటికి 129 ఏళ్లు పూర్తయ్యా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ ఉప సర్పంచ్ రామకృష్ణ ఐక్యవేదిక సంఘం అధ్యక్షుడు రాఘవేందర్ బీసీ సంఘం అధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్ సర్పంచ్ సేవియాబావోజి వార్డు సభ్యులు కుమార్ సోమ్లా మహేష్ నాయకులు శేఖర్ దాసు రమేష్ రాజేష్ వెంకటయ్య శ్రీకాంత్ మధు వెంకటేష్ షరీఫ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

### జడ్పీ ఛైర్మెన్‌కి శుభాకాంక్షలు తెలిపిన
## ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి, వార్త మిర్రర్ న్యూస్, నవంబర్ 28:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం నాగర్ కర్నూల్ జిల్లా జెడ్పీ చైర్మన్ అదనపు బాధ్యతలు చేపట్టిన బాలాజీ సింగ్‌కి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. ఈ కార్య క్రమంలో వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రవితేజను కలిసిన అభిమాని ఫోటో స్టూడియో అలిం



**వార్త మిర్రర్ న్యూస్, నవంబర్ 28:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సపాలిటీ ఫోటో స్టూడియో ఆలిం మెగాస్టార్ చిరంజీవి నూతన సినిమా వాల్తేరు వీరయ్య సినిమా షూటింగ్ జరుగుతున్న సమయం లో రవితేజను కలిసి అభినందనలు తెలియజేసారు అభి మాని అలీం ఫోటో స్టూడియో అమనగల్.




## మహాత్మ జ్యోతి రావు పూలే 132వ వర్ధంతి

దేవరకొండ నవంబర్ 28 వార్తా మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము లో మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు ఎన్విటి సభ్యులతో కలిసి జ్యోతిరావు పూలే పటానికి పూలమాలువేసి నివాళులు అర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాల నేరవేర్చాలని,వారి అడుగుజాడల్లో యువత నడవాలని, సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడనీ,అయన తెలిపారు. భారతదేశంలో మొట్టమొదటగా మహిళా విద్యకు మార్గదర్శకుడు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి గురువు, 1848లోనే బాలికల కోసం మొట్టమొదటిగా పాఠశాలలు నిర్మించడం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, ఉమా మహేష్, భాస్కర్ రెడ్డి ,తాళ్ల సురేష్, చంద్రయ్య, శేఖర్, వంగూరు వెంకటేశ్వర్లు, జయలక్ష్మి ,కవిత, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు జయరాములు, సలీం ,నరేష్, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ తైక్వాండో కోచ్ వరికుప్పల సురేష్, సతీష్ గౌడ్, కృష్ణయ్య, ఆంజనేయులు, కరాటే మాస్టర్ చైతన్య, డాన్స్ మాస్టర్ జగన్, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు..



## మహనీయుల సేవలు
## మరువలేని: ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘ సేవకుడిగా మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు మరువలేనివని బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే 132 వ వర్ధంతి సందర్భంగా ఎల్బి నగర్ కామినేని హాస్పిటల్ వద్దగల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా సంఘసంస్కర్తగా జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూలే ఉత్సవ సమితి అధ్యక్షులు మేడిగ శ్రీదర్ మేరు కార్యదర్శి శనిగరపు స్వామి నరేష్ చారి జెనిగె విష్ణువర్ధన్ కౌలే జగన్నాథం యాదగిరి గౌడ్ బాస్కర్ గౌడ్,వనమా ఆనంద్ జి .కృష్ణా రెడ్డి రేణిగుంట్ల రఘు మధుసూదన్ రావు మేడిగ రజని ఖలీద్ వజ్జి ఉ ద్దిన్ తదితరులున్నారు.



గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ దినసరి ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్న సమ్మె కు మద్దతు గా లాంబడి హక్కుల పోరాట సమితి జాతీయ ఉప అధ్యక్షుడు కేతవత్ నాగేశ్వర్ నాయక్ మద్దతు తెలుపుతూ ధర్నా లో పాల్గొన్నారు ధర్నాకు ఉదేశించి మాట్లాడుతూ తెలంగాణ లో వున్న ఆశ్రమ పాఠశాల హాస్టళ్లలో పనిచేస్తున్న చాలిచాలని దినసరి వేతనం పని చేస్తున్నారు కాని వారికి 8 నెలల నుంచి జీతాలు రావటం లేదు ,పెండింగ్ జీతాలు మరియు కరోన కాలం లో పెండింగ్ జీతాలు చెల్లించి వారికి సమాన పనికి సమాన వేతనం చెలించి ప్రభుత్వ0 ఆదుకోవాలని కోరారు ,గత 20 సంవత్సరం నుంచి పనిచేసిన ఫలితం లేదు కావున హాస్టళ్లలో పనిచేస్తున్న వర్కర్లను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి 5సంవత్సరం నుంచి పని చేస్తున్న వారిని క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాంబడి హక్కుల పోరాట సమతి రాష్ట్ర ఉప అధ్యక్షుడు రామవత్ షక్రు నాయక్,నర్సిహ్మ,సురేందర్, అంజి,జయ, దేవి,ధర్మేంద్ర, గోపి పాల్గొన్నారు

## పెండింగ్ ఉన్న జీతాలు, కరోన కాలంలో జీతాలు చెల్లించాలి
### లంబడి హక్కుల పోరాట సమితి జాతీయ ఉప అధ్యక్షుడు కేతవత్ నాగేశ్వర్ నాయక్

దేవరకొండ నవంబర్ 28 వార్తా మిర్రర్ : గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ దినసరి ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్నవారికి మద్దతు గా లాంబడి హక్కుల పోరాట సమితి జాతీయ ఉప అధ్యక్షుడు కేతవత్ నాగేశ్వర్ నాయక్ మద్దతు తెలుపుతూ ధర్నా లో పాల్గొన్నారు. ధర్నాకు ఉదేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న ఆశ్రమ పాఠశాల హాస్టళ్లలో పనిచేస్తున్న చాలిచాలని దినసరి వేతనం పని చేస్తున్నారు. వారికి 8 నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదు. పెండింగ్ ఉన్న జీతాలు, కరోన కాలం లో పెండింగ్ జీతాలు చెల్లించి వారికి సమాన పనికి సమాన వేతనం చెలించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత 20 సంవత్సరం నుంచి పనిచేసిన ఫలితం లేకుండా పోయిందని ఆయన వాపోయారు. హాస్టళ్లలో పనిచేస్తున్న వర్కర్లను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి 5 సంవత్సరం నుంచి పని చేస్తున్న వారిని క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. లాంబడి హక్కుల పోరాట సమతి రాష్ట్ర ఉప అధ్యక్షుడు రామవత్ షక్రు నాయక్,నర్సిహ్మ,సురేందర్, అంజి,జయ, దేవి,ధర్మేంద్ర, గోపి పాల్గొన్నారు..

## రేపు ఏబిఎస్ఎఫ్ ఆవిర్భవ సభను విజయవంతం చేయండి
### ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్




పరకాల : వార్త మిర్రర్ : కాకతీయ యూనివర్సిటీ ఎస్ డీ ఎల్ సి ఈ లో ఏ భి ఎస్ ఏఫ్ 18వ ఆవిర్భావ సభ కి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనీ అన్నారు సభ కి వెయ్యి మంది విద్యార్థుల తో భారీ ర్యాలీ ప్రదర్శన ఉంటుందని మంద నరేష్ తెలియజేశారు ఈ సభ కి ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు కులసంఘాల నాయకులు విద్యార్ధి సంఘాల నాయకులు హాజరౌతున్నారని తెలిపారు కావున ప్రతీ ఒక్కరూ ఆవిర్భావ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు

# బుగ్గ తండా అటవీ భూముల రైతులకు హక్కుపత్రాలు అందించాలని ఆర్డీవోకు వినతిపత్రం

దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ : నల్లగొండ జిల్లా నేరేడుగోమ్ము మండలంలోని బుగ్గ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అటవీ భూములను రైతులకు హక్కుపత్రాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆర్డిఓ కార్యాలయంలోని అధికారికి గ్రామ సర్పంచ్ పాపా నాయక్ తో పాటు గ్రామస్తులు లాల్ సింగ్ సంధ్య బాబూజీ ఎఫ్ఆర్సి చైర్మన్ గ్రామ్య కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాపా నాయక్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాల నుండి అటవీ భూమిని సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు .గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో 2006లో 57 మందికి అటవీ హక్కు పత్రాలు మంజూరు చేసినారని కానీ అట్టి భూమి ఇప్పటివరకు ఆన్లైన్లో నమోదు కాకపోవడంతో రైతుబంధు పడటం లేదని ఆయన పేర్కొన్నారు. 2018లో లేక నెంబర్ బి 281 /2018 జిల్లా గిరిజన సంక్షేమ అధికారి తమ పత్రాలపై నివేదిక పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. అట్టి భూములకు ఆన్లైన్లో చేసి రైతుబంధు మరియు ధరణి నమోదయ్య విధంగా చేయాలని రైతులతో పాటు ఆయన కోరారు. ప్రస్తుతం కొత్తగా దరఖాస్తు పెట్టుకున్న అటవీ భూములు రైతులకు సరైన మార్గంలో సర్వే జరిపి 25 సంవత్సరం ముందు వ్యవసాయం చేసి ఉన్నవారికి పట్టాలు ఇప్పించాల్సిందిగా ఆయన కోరారు .ఫారెస్ట్ అధికారులు రైతులు వ్యవసాయం చేయకుండా ఆపుదల చేసి ప్రస్తుతం ఆ భూములలో కొంతమేర చెట్లు ములిసినయని కావున అట్టి భూములలో అర్హులైన వారందరికీ హక్కు పత్రాలు ఇప్పించాలని



వారు కోరారు. ఈ కార్యక్రమంలో లాల్ సింగ్ సంధ్య బాబూజీ ఎఫ్ఆర్సి చైర్మన్ గమ్య విహరి కే హరి తారా సింగ్ వార్డు మెంబర్ జబ్బర్ లాల్ వి పంత్యా లక్ష్మణ్ రతన్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణను పరిశీలించిన జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

భూపాలపల్లి : వార్త మిర్రర్ : భూపాల్ పల్లి కేంద్రంలో అంబేద్కర్ స్టేడియంలో జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సై కానిస్టేబుల్ ఉచిత శిక్షణను పరిశీలించిన వరంగల్ రూరల్ జెడ్పి చైర్ పర్సన్, భూపాలపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సోమవారం పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ. తమ మామగారైన పేరు మీద జిఎంఆర్ ట్రస్ట్ తమ కుమారుడు గండ్ర గౌతమ్ రెడ్డి ప్రస్తుతం నడిపిస్తూ నిరుద్యోగ యువతకు, యువకులకు ఉచిత శిక్షణ ఇచ్చి పలు రంగాలలో స్థిరపడేలా చేయడం తనకు గర్వకారణంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ముందుగా స్టేడియంలో ఎస్సై కానిస్టేబుల్ శిక్షణ తరగతులకు ఆమె హాజరై వారితో పాటు వ్యాయామం చేశారు. శిక్షణ పొందుతున్న యువతకు, యువకులకు భోజనము స్వయంగా వారి చేతుల మీదుగా జ్యోతి గారు వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. శిక్షణ పొందుతున్న యువకులు నిరాశకు గురికాకుండా పట్టుదలతో ఉంటే విజయవంతం సాధించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి వెంట, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్,హనుమాన్ టెంపుల్ చైర్మన్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్ డిగ్రీ కళాశాల ఏర్పాటుపై ఆర్డిఓ ఆఫీస్ ముందు నిరసన

చౌటుప్పల్ వార్త మిర్రర్: సోమవారం మునుగోడు నియోజకవర్గ చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉప ఎన్నికల్లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి ఆర్డిఓ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యురాలు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ స్రవంతి రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు ఆమరణ నిరాహార దీక్షలు చేయడానికి సిద్ధం అని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి పున్న కైలాష్ నేత, డిసిసి కార్యదర్శి సుర్వి నరసింహ, తిరుపతి రవీందర్, ముప్పిడి సైదులు, మార్కాపురం నరసింహ, నందగిరి భీమయ్య,ఊదరి శ్యామ్,బోయ దేవేందర్,చెరుకు లింగస్వామి,ఊదరి శ్రీను ఊదరి రాజు,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి బిమనపల్లి శివ, అంతటి వెంకటేష్,ఎర్ర గౌతం, నవీన్, శివ, రవి, దిలీప్,శ్రావణ్, నవీన్,గణేష్ తదితరులు పాల్గొన్నారు



## పీఏ పల్లి మండలంలో బీసీ పొలిటికల్ జేఏసీ నూతన కార్యవర్గం ఎన్నిక



పీ.ఏ.పల్లి నవంబర్ 28 వార్త మిర్రర్ : బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం నాడు పీ.ఏ.పల్లి మండలములో బీసీ సంఘం కార్యాలయంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా పొలిటికల్ యువజన జేఏసీ గా పీ.ఏ.పల్లి మండలఅధ్యక్షునిగా ఆకనోని రవి,మండల ఉపాధ్యక్షుడిగా బోలుసతీష్,మండల ప్రధాన కార్యదర్శిగా బుద్ధోజి నాగార్జున,మండల కోశాధికారిగా నీలం రవికుమార్ గా నియమితులయ్యారు.. ఈ సందర్భంగా చింతపల్లి సతీష్ గౌడ్ మాట్లాడుతూ నూతన కమిటీగా ఏర్పడిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ నూతనంగా ఎన్నుకోబడిన వారికి చాలా బాధ్యతలు ఉన్నాయని బాధ్యత గా పనిచేయాలని ఆయన కోరారు. అనంతరం రవి మాట్లాడుతూ బీసీ పొలిటికల్ యువజన జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ నాయకులు కలగోని రమేష్ గౌడ్,గిరి, కోటేష్,పవన్,అంజి,నాగార్జున గిరి,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలో బాగిర్తిపేట పాఠశాల విద్యార్థి ప్రతిభ

రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని బాగిర్తిపేట ఉన్నత పాఠశాల విద్యార్థి పోరిక రాహుల్ అండర్ 14 షాట్ పుట్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ ను కైవసం చేసుకున్నాడని పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు సూదం సాంబమూర్తి పేర్కొన్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు విద్యార్థిలో ఆల్ రౌండ్ నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు వేల్పుల రాజు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, వేల్పుల రాజు,ఒనపాకల రాజయ్య,అంకం శ్రీనివాస్,సుధమల్ల మురళి, ఏ.అనురాధ,గుండా రమేష్,రఘు పాల్గొని విద్యార్థి పోరిక రాహుల్ ని అభినందించి రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో విజయం సాధించాలని దీవించారు.



## పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి వినతి

యాదాద్రి వార్త మిర్రర్ : పోడు భూముల సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని సింగిల్ విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి ఆధ్వర్యంలో గాంధీనగర్ తండా నాయకులు బానోత్ బాలకిషన్ మెగా నరేందర్ నాయక్ మెగావత్ బాలచందర్ నేనేవత్ శీను నాయక్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## యువత మేలుకోవాలి తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలి : విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మద్యపాన నియంత్రణ చేయకపోతే భవిష్యత్తులో తెలంగాణ యువత పక్కదారి పట్టే అవకాశం ఉందన్నారు రాష్ట్రంలో విచ్చలవిడి మద్యం వ్యాపారం వల్ల చిన్న వయసు. 15 సంవత్సరాల నుంచి పిల్లలు మద్యానికి బానిస అవుతున్నారని సమాజానికి హాని కలిగించేదిగా మారడం ఖాయమని అన్నారు మద్యపానాని నియంత్రించాలి లేదంటే సమాజానికి పెనుభూతంగా మారనున్న యువత ప్రభుత్వం ఆలోచించి మద్యపానం నియంత్రణ పై నిర్ణయం తీసుకోవాలని సూచించారు రాపర్తి సురేష్ గౌడ్

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



కాప్రా, వార్త మిర్రర్ నవంబర్28::సైనిక్ పూరి చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించి మంత్రి చామకుర మల్లారెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డిలో నివాళులర్పించారు. కార్పొరేటర్లు స్వర్ణ రాజు శివమణి,సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి,జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని,గుండారపు శ్రీనివాస్ రెడ్డి,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేష్ వంశరాజ్,మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంస్థ ఆర్గనైజర్లు సంఘం సభ్యులు కోటకొండ అవినాష్, మల్లేష్ వంశీరాజ్, సజ్జ రామ తులసి, భాస్కర్, సురేందర్,ఎం గణేష్, చిత్తారి,సుడుగు మహేందర్ రెడ్డి,ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి రజక, మచ్చ పాండు గౌడ్,కొప్పుల కుమార్, బాల నర్సింహ, మహేష్, బాలరాజు, చంద్ర శేఖర్,శోభా రెడ్డి,దుర్గా భవాని, టి జి కే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి

పరకాల : వార్త మిర్రర్ : బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపిన మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో బిఆర్ఎస్ పరకాల పట్టణ కమిటి అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలువేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలు అణగారిన ప్రజల హక్కుల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయారు. అణగారిన వర్గాలకు సమాన హక్కు ఉండాలంటూ జ్యోతిరావు పూలే పోరాటం చేసారంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు బలహీన వర్గాల్లో మహిళలు చదుకోవాలని ఆరాటపడిన వ్యక్తిగా మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన ప్రజలకోసం నిరంతరం పోరాడిన పూలే గారి ఆశయాసాధనలో ప్రతిఒక్కరు కృషిచేయాలి అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలన్నతోపాటు సామజిక సంస్కరణ ఉద్యమలోపూలే గారి కృషిచేసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శీను, వరంగల్ జిల్లా రైతుబంధు కమిటీ కన్వీనర్ బోల్లె బిక్షపతి, ఏఎంసి చైర్మన్ బండి సారంగపాణి, పరకాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రేగురి విజయ్ పాల్



రెడ్డి, పిఏసిఎస్ మాదారం చైర్మన్ నల్లెల లింగమూర్తి, పరకాల మునిసిపల్ కౌన్సిలర్స్ గొర్రె స్రవంతి రాజు, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పాలకుర్తి గోపి,ఎకు రాజు, కో- అప్షన్ సభ్యులు ఎండీ. షబ్బీర్, పట్టణ కమిటి సంయుక్త కార్యదర్శి బట్టు రవి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి - కోశాధికారి బొచ్చు జేపీ, గూడెల్లి రాజా రమేష్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు ఆలేటి మహేందర్, ఎకు రమేష్, బొట్ల నరేష్, నాయకులు కార్యకర్తలు బొచ్చు వెంకటేష్, మేకల దేవయ్య, బొచ్చు నాగరాజు, బొచ్చు సుగుణాకర్,గోవిందు కుమార్,మడికొండ రాజు, ఆకునూరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలో శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల చౌటుప్పల్ విద్యార్థులకు బంగారు పతకం జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

చౌటుప్పల్ వార్త మిర్రర్: నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరుగుతున్నటువంటి ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్ %ఢ% ఐ యూటీ సెలక్షన్లో భాగంగా శనివారం రోజున నిర్వహించిన తైక్వాండో పోటీలో శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు అయిన కాసాని ప్రశాంతి బి యెస్ సి ఎం.పీ.సీ.స్ మొదటి సంవత్సరం, (ఉమెన్స్ కోటాలో ) బొడ్డుపల్లి హేమంత్ బి యెస్ సి.బి.జెడ్.సి రెండవ సంవత్సరం (మేన్స్ కోటాలో ) గోల్డ్ మెడల్ సాధించాడు. మణిక్యాల వెంకట్రావు బి.యెస్.సి ఎం.పి.సి ద్వితీయ సంవత్సరం సిల్వర్ మెడల్ సాధించారు.దీనితో పాటు నేషనల్ కి ఎంపికైన సందర్భంగా హేమంత్ ప్రశాంతి లను శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ చెన్నగోని ఆంజనేయులు : విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బీమిడి సుభాష్ రెడ్డి, మాట్లాడుతూ ఇలాంటి విజయాలను మరెన్నో సాధించాలని తెలియజేశారు. కోచ్ శివ సాయి, సైదులు ను అభినందించారు ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



## ఉప్పల్ ఎమ్మెల్యే అవమానిస్తున్నాడు: కార్పొరేటర్ బొంతు

### కంటతడి పెట్టిన కార్పొరేటర్ బొంతు .. అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే ప్రోటోకాల్ పాటించడం లేదు



కాప్రా,వార్త మిర్రర్,నవంబర్28: ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ప్రోటో కాల్ పాటించడం లేదని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆరోపిస్తూ బీసీ మహిళనైన తనను గొల్లెక్కిరిది అంటూ భూతులు తిడుతున్నాడని చల్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గంట తడి పెట్టారు.10 వేల రూపాయలు ఇచ్చి రౌడీలు,గుండాలతో చంపిస్తానని బెదిరిస్తున్నాడని ఆరోపణ.కాప్రా సర్కిల్ కుషాయిగూడలో 54 లక్షల వ్యయంతో మరమత్తులు చేసి, కొత్త మిషనరీ ఏర్పాటు చేసి నేటి సోమవారం నాడు ప్రారంభించిన మోడల్ దోబీ ఘాట్ కార్యక్రమానికి కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి హాజరై ప్రారంభించారని, ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ప్రోటో కాల్ పాటించడం లేదని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ ను అయిన తాను లేకుండా దోబీ ఘాట్ ను ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. బీసీ మహిళా కార్పొరేటర్ ను అయిన నన్ను మర్యాద లేకుండా ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి దూషిస్తున్నారని, అది, ఇది, దానికేమిటి చెప్పేది అని మర్యాద లేకుండా మాట్లాడుతున్నారని శ్రీదేవి ఆరోపించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీలో ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి గ్రూపు రాజకీయాలు చేస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. ఇతర మహిళలతో తన గురించి పిచ్చి పిచ్చి మాటలు, భూతులు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటూ అధికారులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే సహించేది లేదని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హెచ్చరించారు. తనను గొల్లది, ఏమీ చేస్తుంది అని అవమానిస్తున్నారని, నేను గొల్ల బిడ్డనే, యాదవులమే, యాదవ బిడ్డను నేను, శ్రీ కృష్ణుని వంశస్తులము అని శ్రీదేవి అన్నారు. నన్ను నాన్ లోకల్ అని ముద్ర వేసి గొల్లది అని అవమానిస్తే గొల్లలు, యాదవ బిడ్డలు నీ పెళ్లి చేస్తారని శ్రీదేవి హెచ్చరించారు. ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలో అవలంబిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు, తనపై నిత్యం అసత్య ఆరోపణలు చేస్తూ, భూతులు తిడుతున్న వైనంపై సీఎం కేసీఆర్, కేటీఆర్ ల దృష్టికి తీసుకెళతానని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తెలిపారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బాపూలే వర్ధంతి వేడుకలు

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 27/11 : తెలకపల్లి మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 132వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్డపాకల శివశంకర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే 1827 ఏప్రిల్ 11న జన్మించారని, ఆయన మన భారతీయ సామాజిక సంస్కర్త, మరియు మహారాష్ట్రకు చెందిన రచయిత, సమాజంలోని సాంఘిక దురాచకాలకు వ్యతిరేకంగా కృషిచేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని అన్నారు. మరి ఈయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల విద్యకు మార్గదర్శకురాలు, పూలే బాలికల కోసం మొట్ట మొదట పాఠశాలకు, 1848,లో పూణేలో ప్రారంభించారు. భారతదేశంలో బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించి, మొట్టమొదట భారతీయులకు విద్యానందించినది, మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే అని తెలిపారు. ఆ మహనీయుని త్యాగాల వల్లే, విద్యలో జ్ఞానంతో, వారి త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బహుజన సీనియర్ నాయకులు బైండ్ల శీను, వెంకటయ్య, కిషోర్, వెంకట లక్ష్మయ్య, బీఎస్పీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సందీప్,శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

తెలకపల్లి వార్త మిర్రర్ 27/11 : తెలకపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏర్పాటు చేస్తామని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు ప్రజా సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు గుడ్ మార్నింగ్ నాగర్ కర్నూల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు సోమవారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామంలో ఉదయం నుంచి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తమ ఇంటికి రావడంపై ప్రజలు మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికి తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు గతంలో ఎవ్వరు కూడా ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని తమకున్న సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే తమ వద్దకు వచ్చి అడిగి తెలుసుకుని పరిష్కారం చేస్తుండడం ఎంతో ఆనందించదగిన విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ప్రజా సమస్యలన్నింటినీ తెలుసుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, ఎంపీపీ కొమ్ము మధు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ రైతుబంధు మండల అధ్యక్షులు జి మాధవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, ,గ్రామ సర్పంచ్ చింత పరశురాములు , మోహన చారి, వార్డు సభ్యులు ,గ్రామ సర్పంచ్ చింత పరశురాములు , మోహన చారి, వార్డు సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 28 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం ఉమాదేవి నగర్ నివాసి అనిల్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, మరియు డివిజన్ జనం ల్ సెక్రెటరీ నవాబ్, డివిజన్ మైనార్టీ ప్రెసిడెంట్ అబ్బు బక్కర్, సిద్ధిక్, తదితరులు పాల్గొన్నారు



## బొంతపల్లి సాయిబాబాను దర్శించుకున్న గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 28 : బొంతపల్లి గ్రామంలో సాయిబాబా దేవాలయం సందర్శించి సాయిబాబాను దర్శించుకున్న 125 డివిజన్ గాజులరామారం కార్పొ రేటర్ రావుల శేషగిరి, సాయిబాబా దీవెనలతో డివిజన్‌లోనీ ప్రజలు సుఖసంతోషాలు ఉండా లని వేడుకున్నారు శివకుమార్, ఎల్లప్ప, శ్రీపతిరెడ్డి, రాము,సతీష్,విజ్జయ్,మహేష్, పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి

చౌటుప్పల్ వార్త మిర్రర్: మహాత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా స్థానిక రాజీవ్ స్మారక భవన్లో కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఆవుల ఏసు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ తిరుపతి రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని కుల నిర్మూలన సమ సమాజ స్థాపన కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని మహిళా విద్యాభివృద్ధి కొరకు ఎంతగానో పాటుపడ్డాడని ఎన్నో పాఠశాలలను స్థాపించి మహిళ విద్యా అభివృద్ధి కొరకు కృషి చేశారని సత్య బోధక్ సమాజాన్ని అనే సంఘాన్ని స్థాపించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ కార్యదర్శి నరసింహ,పల్చం సత్యం,లందగిరి భీమయ్య, ముప్పిడి సైదులు, ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు సామకూరి రాజయ్య, మల్కాపురం నరసింహ,బోయ దేవేందర్,ఉదరి శ్యామ్, తూర్పుంటి రవి,ఎస్ కే జానీ, చరణ్,భార్గవ్,తూర్పునూరి శ్రీకాంత్,చెరుకు లింగస్వామి, బోడిగ రమేష్,ఉదర శ్రీనివాస్, ఊదరి రాజు,జానీ,వెంకటేష్, వర్కల రాము,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు



## క్రీడలు దేశ కీర్తి ప్రతిష్టలను పెంపొందిస్తాయి: బిఎల్ఆర్

నాచారం,వార్త మిర్రర్,నవంబర్8: అశోక్ నగర్ యూత్ అసోసియేషన్,చాందిని క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండారు లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,కటార్ల భాస్కర్,యాదగిరి యాదవ్, రాజగోపాల్ సారు,నాగారం బాబు,సంపత్ గౌడ్,అశోక్ నగర్ యూత్ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్లో 40 టీమ్స్ పాల్గొన్నాయి విన్నర్స్ గా మల్లాపూర్ కు చెందిన రాయల్ కింగ్స్ - రన్నర్స్ గా అశోక్ నగర్ కు చెందిన సత్తి టీంలు విజేతగా నిలిచారు. విన్నర్స్ కి పదివేల రూపాయలు,రన్నర్స్ కి ఐదువేల రూపాయలతో పాటు ట్రోఫీ,మెడల్స్ ను బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



## పి పి నగర్ లో సిసి రోడ్ పనులను పరిశీలించిన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 28 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పి పి నగర్ లో పి పి నగర్ కమిటీతో కలిసి సిసి రోడ్ పనులను పరిశీలించిన 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అనంతరం మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతగా వేయాలని అన్నారు డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబ్, మైనార్టీ ప్రెసిడెంట్ అబ్బు బక్కర్, సిద్ధిక్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ను కలిసిన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 28 : మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మరియు దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ ని 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్ అభివృద్ధి పనులపై చర్చించి డివిజన్ అభివృద్ధికై తోడ్పాటు ఉండాలని కార్పొరేటర్ కోరారు డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లవేళలా ముందు ఉంటానని సానుకూలంగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు అన్నారు, ఈ కార్యక్రమంలో శివకుమార్, ఎల్లప్ప,శ్రీపతి రెడ్డి రాము సతీష్ విజ్జయ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## గార్వి షరీఫ్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ నవంబర్ 28 : సోమవారం 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీలో తెరాస పార్టీ యువజన అధ్యక్షుడు రహమాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు నిర్వహించిన గార్వి షరీఫ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాన్, బోయకిషన్, రాములుగౌడ్, ఖాజా, గౌస్, బాబాజి, మల్లేష్, ఫారూఖ్, నాగరాజు, రవీందర్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల బతుకులు వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతి రావుపూలే: కౌన్సిలర్ జయంత్ లాల్



పరకాల : వార్త మిర్రర్ : పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి మాత్మ జ్యోతి రావు బాపులే అని బిజెపి కౌన్సిలర్ జయంత్ లాల్ అన్నారు. సోమవారం మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. ఈ దేశంలో కుల నిర్మూలన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి జ్యోతి రావు పూలే అణగారిన వర్గాల కోసం నిరంతరం వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పూలే ఈ దేశంలో పాఠశాలలు ఎత్తి చదివి నేర్పించి పేద ప్రజలకు విద్యను అందించిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే బాల్య వివాహాలను అరికట్టి వారి హక్కుల కోసం ముందు ఉండి నిలబడి పోరాడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. వారి ఆశయాల కోసం వారు పోరాడిన హక్కుల కోసం నేటి యువత విద్యార్థులు ముందుకు నడవాలని అని అన్నారు.



## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమస్యను పరిష్కరించిన మహమ్మద్ రఫీ

చింతల్, వార్త మిర్రర్ నవంబర్ 28 : 128 చింతల్ డివిజన్లో గల రోడమేస్త్రి నగర్ బి లో నిన్న రాత్రి ఓవర్ లోడ్ కారణంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చెడిపోయిందని స్థానిక నాయకులు ద్వారా తెలిసి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తో కలిసి అక్కడికి వెళ్లి దగ్గరుండి విద్యుత్ డిపార్ట్మెంట్ సంబంధించిన ఏఈ మరియు ఏడిఈ సత్యనారా యణతో మాట్లాడి రాత్రి వేళలో విద్యుత్ ఉండకపోతే ప్రజలు చాలా ఇబ్బంది గురవు తారని వెంటనే ట్రాన్స్ఫార్మర్ ని ఇక్కడ ఏర్పాటు చేయాలని ఏడిఈ సత్యనారాయణ ని కోరగా దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే ట్రాన్స్ఫార్మర్ పంపించారు దగ్గర ఉండి ఫిట్టింగ్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో బస్తీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సర్వర్ పాషా, షఫీ,సత్తర్ భాయ్, అనీజ్ బాయ్, ఖయ్యూమ్ భాయ్, జహంగీర్,షేరు, ముజైద్,తదితరులు పాల్గొన్నారు.



## డ్రోన్లతో క్రిమిసంహార కాల పిచికారీ

సరూర్ నగర్, వార్త మిర్రర్, నవంబర్ 28 : జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు నేడు యాంటీ లార్వా ఆపరేషన్ చర్యలో భాగంగా సరూర్ నగర్ చెరువులో డ్రోన్ల సహకారంతో క్రిమిసంహారక రసాయనాలను పిచికారీ చేశారు.ఇటీవలే చెరువులో ఉన్న గుర్రపు డెక్క తదితర చెత్తాచెదారాలను తొలగించిన అధికారులు తగు చర్యలు చేపడుతున్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూరా ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



## శుభాకార్యాలకు రావాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కి ఆహ్వాన పత్రికలు అందజేత

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 28 : సోమవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ లోని కార్యాలయంలో కలిసి శుభాకార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్‌ను రాజు కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 28 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు సానుకూలంగా స్పందించారు.

## మునగనూరు ప్రభుత్వ స్థలంపై

# కబ్జా కోర్ శ్రీనివాస్ గౌడ్ కన్ను

**తప్పుడు డాక్యుమెంట్లతో ఇప్పటికే పలువురికి ప్లాట్ల విక్రయం**

**సర్వే నెంబర్ 38లోకి జర్నలిస్టులను రాకుండా అడ్డుకుంటున్న కబ్జాకోర్**

**ప్రభుత్వం 100 గజాల స్థలం కేటాయిస్తే...**

**600 గజాలలో శ్రీనివాస్ గౌడ్ ఇంటి నిర్మాణం**

**800 గజాలలో ఆయన సోదరుల ఇంటి నిర్మాణాలు**

**1000 గజాలలో కల్లు కాంపౌండ్ అక్రమణ**

**హవ్వ...మాజీ ఎమ్మెల్యే ప్రమేయమంటూ దుష్ప్రచారమా?**





రంగారెడ్డి, వార్త మిర్రర్ : మునగనూరు సర్వేనెంబర్ 38 లోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు మాజీ సర్పంచ్ భర్త శ్రీనివాస్ గౌడ్ కన్ను వేశారు. ఇప్పటికే మునగనూరు గ్రామ పరిధిలోని వేలాది గజాల ప్రభుత్వ స్థలాన్ని శ్రీనివాస్ గౌడ్ ఆయన సోదరులు కబ్జా చేశారు. ఇప్పుడు జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను సైతం కబ్జా చేసేందుకు స్కెచ్ వేశారు. జర్నలిస్టు ఇళ్ల నిర్మాణం కోసం అందరినీ మెప్పించి, ఒప్పించి సైట్ వద్దకు చేరుకున్న జర్నలిస్టులను, భూకబ్జాదారులు అడ్డుకోవడం హాస్యాస్పదంగా ఉంది. మునగనూరు మాజీ సర్పంచ్ భర్త హోదాలో శ్రీనివాస్ గౌడ్ సాగించిన భూకబ్జాలకు అంతే లేదు.. సర్వే నెంబర్ 38లో శ్రీనివాస్ గౌడ్ సైతం రెవిన్యూ శాఖ దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారి జాబితాలో 100 గజాల స్థలాన్ని కేటాయించింది. తనకు కేటాయించిన 100 గజాల స్థలంతో పాటు , పక్కనే ఉన్న మరో 500 గజాల స్థలాన్ని శ్రీనివాస్ గౌడ్ కబ్జా చేసి, సెల్లార్ తీసి బహుళ అంతస్తుభవనాన్ని నిర్మించాడు. ఈ భవనానికి అటు గ్రామ పంచాయతీ నుంచి , ఇటు మునిసిపాలిటీ నుంచి ఎటువంటి అనుమతులు లేవని తెలుస్తోంది. ఇక వెయ్యి గజాలలో కల్లు కాంపౌండును నిర్మించి, ప్రభుత్వ స్థలాన్నికబ్జా చేసిన ఘనత శ్రీనివాస్ గౌడ్ దేనని మునగనూరు వాసులే అంటున్నారు. శ్రీనివాస్ గౌడ్ సోదరులు సైతం ఎనిమిది వందల గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపట్టారు. మునగనూరులో ఉన్న ప్రభుత్వ స్థలాలను తన భార్య సర్పంచ్ గా ఉన్న సమయంలోనే శ్రీనివాస్ గౌడ్ స్వాహా చేశారని స్థానికులు పేర్కొంటున్నారు. జర్నలిస్టులకిచ్చిన ఇళ్ల స్థలాలను కూడా నకిలీ పత్రాలు సృష్టించి పలువురికి విక్రయించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే జర్నలిస్టులు తమ ఇళ్ల స్థలాలలోకి రాకుండా అడ్డుకునే ప్రయత్నాన్ని ఆయన చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు తమ ఇళ్ల స్థలాలను తాము స్వాధీనం చేసుకుంటే, తాను ఇళ్ల స్థలాలు విక్రయించిన వారు వచ్చి ఎక్కడ నిలదీస్తారో ననే భయంతోనే శ్రీనివాస్ గౌడ్ తన వందిమాగాదులతో కలసి అడ్డుకుంటున్నట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు..




### జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తా : మాజీ ఎమ్మెల్యే

మునగనూరు సర్వేనెంబర్ 38 లో జర్నలిస్టుల ఇంటి నిర్మాణాలను ఓ మాజీ ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారన్న దుష్ప్రచారాన్ని పథకం ప్రకారం భూకబ్జాదారుడైన నక్క శ్రీనివాస్ గౌడ్ వర్గీయులే చేస్తున్నట్లు తెలుస్తోంది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు తానే ముందుంటానని సదరు మాజీ ఎమ్మెల్యే, జర్నలిస్టు సంఘాల నాయకులకు హామీ ఇవ్వడంతో, ఈ దుష్ప్రచారం వెనుక ఉన్నది ఎవరో తేటతెల్లమయింది. జర్నలిస్టులకు, సదరు మాజీ ఎమ్మెల్యే కు మధ్య విభేదాలను సృష్టించి ఆ చలి మంటలతో చేతులు కాల్చుకోవాలని భావించిన శ్రీనివాస్ గౌడ్, సదరు మాజీ ఎమ్మెల్యే, జర్నలిస్టు సంఘాల నేతలకు ఇచ్చిన హామీ ద్వారా నిజంగానే అతని చేతులు కాలినట్టయింది.

## ఫిట్నెస్ స్పోర్ట్స్ జిమ్ ఆధ్వర్యంలో మిస్టర్ తెలంగాణ 2020 పోటీలు

### యువకులు దేహ దారుఢ్యం పెంపొందించుకోవాలి దేవరకొండ అడిషనల్ సివిల్ జడ్జ్ అజయ్ ఉల్లం






దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ : నేటి సమాజంలో యువత ఆరోగ్యంగా ఉండాలంటే ఫిట్నెస్ ఎంతో ముఖ్యమని దేవరకొండ అడిషనల్ సివిల్ జడ్జ్ అజయ్ ఉల్లం అన్నారు. ఆదివారం రాత్రి దేవరకొండ పట్టణంలో 23వ మిస్టర్ తెలంగాణ 2020, సీనియర్ 14వ మిస్టర్ ఇండియా పోటీలు ఫిట్నెస్ స్పోర్ట్స్ జిమ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ అడిషనల్ సివిల్ జడ్జ్ అజయ్ ఉల్లం మాట్లాడుతూ.. నేటి సమాజంలో యువకులు ప్రతిరోజు తమ శరీరానికి సరైన మార్గంలో వ్యాయామం (జిమ్) చేస్తే దేహ దారుద్యం పెంపొందించుకోవడంతో పాటు, మానసిక స్థితి, ప్రశాంతత నిశ్చలంగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా మానవ శరీరానికి ఫిట్నెస్ ఎంతో అవసరమని.. తాను కూడా ప్రతిరోజు జిమ్కు వెళ్తానని చెప్పారు. ఫిట్నెస్ జిమ్ ఎక్స్ ఫోర్డ్ మాతంగి వంశీ మాట్లాడుతూ.. ఈ పోటీలలో 50 కేజీల నుండి 95 కేజీల వరకు పది టీములు గాను.. తెలంగాణ నుండి మొత్తం 80 మంది పోటీదారులు పాల్గొన్నారు. ప్రతి గ్రూపులో ఫస్ట్, సెకండ్, థర్డ్ నగదు బహుమతితో పాటు మెడల్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. గెలిచిన 10 టీంలలో నుండి రన్నర్స్ ఐదుగురు మిస్టర్ తెలంగాణ కోసం పోటీ పడగా అందులో వరంగల్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ రెడ్డి మిస్టర్ తెలంగాణగా ఎంపిక అయినట్లు, జడ్జిలు, ఏసప్ప, హరి సింగ్, సంజీవరెడ్డి, నవాజ్, ప్రకటించారు. అంతేకాకుండా ఇలాంటి మిస్టర్ తెలంగాణ పోటీలు దేవరకొండలో నిర్వహించడం చాలా గర్వకారణమని నిర్వాహకులు బత్తుల అమర్, రాపోలు నిరంజన్, ఎన్విటి అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ కరుణాకర్, ఎంఏ విజయ్ కుమార్, జి శివ, ఎం రాకేష్ శ్రీధర్, గిరి, వంశీ, మాతంగి ప్రదీప్, వెంకన్న, లవన్, మల్లేష్, కాశి, చిత్రం వినోద్, రాపోలు ఉదయ్, చంటి, గాదే మధు, తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

### నేడు షష్టి జాతర బోనము, బండ్లు తిరుగుడు ప్రారంభం





పరకాల:వార్త మిర్రర్ : పరకాల పట్టణ ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహోత్సవ పూజా కార్యక్రమాలు పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం సోమవారం శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వం అత్యంత వైభవముగా కుంకుమేశ్వర స్వామి చైర్మన్ గందె వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆలయ కమిటీ ,ఈఓ ఆధ్వర్యంలో ప్రారంభించారు. షష్టి జాతర కళ్యాణ మహోత్సవంలో మొదటి రోజు సోమవారమును పురస్కరించుకొని రాత్రి 7:15 నిమిషాలకు హారతి కట్టుట, అష్టదిగ్బంధన, సకలీకరణ పూర్వక మహాశివార్చన ఉత్సవ అనేజ్ఞ కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణంలో భక్త జనుల సమూహమున వివిధ రకాల పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి నుండి డిసెంబర్ 4 ఆదివారం వరకు జరిగే శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జాతరను వీక్షించుటకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేడు సాయంత్రం 5 గంటలకు వంశపారంపర్య అర్చకుని స్వగృహం నుండి శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర బోనం ప్రారంభమవును ఈ కార్యక్రమం వంశాను గత అర్చకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు కావున ప్రజలందరూ భక్తులు షష్టి జాతర బోనము బండ్లు తిరుగుట కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి, అర్చకులు కార్యనిర్వాహణాధికారి భక్తులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038